# సాఫల్యం-1

భూపతి



దూరంగా ఎక్కడో బాజాలు విని పించాయి. పక్కనుంచి లేచి, తలుపు తీసుకుని బాల్కనీలోకి వచ్చి నిల బడ్డాను. బాజాలు మరింత ఎక్కువగా వినిపించాయి. బహుశా పెళ్లి బాజా లయి వుండచ్చు.

అవును. అంతే అనుకుంటూ పడక కుర్చీలో మేను వాల్చాను గతంలోకి చొచ్చుకుపోతున్న మనస్సును అదుపులో పెట్టుకుందామని చేసే ప్రయత్నం విఫలమయ్యింది కుర్చీలోంచి లేచి పిట్టగోడ దగ్గర నిలబడ్డాను. గతం ఆలోచించ కూడదు అనుకున్నాను

గతం ఆలోచిస్తేగాని, భవిష్యత్తును నిర్ణ యించుకోలేమని ఓ పెద్దమనిషి అన్నాడు గతం నాస్తి అని మరో నాస్తికుడన్నాడు ఏమిటో ఈ అనడాలకు అంతూ పొంతూ ఉండదు

పెళ్ళి బాజాలు మరికొంచెం ఎక్కువయ్యాయి పెళ్ళి!!

అది నీకు తీరని ముచ్చట అంది నా మనస్సు

దిక్కుమాలిన మనస్సు రోజుకోసారయినా నన్ను దెప్పందే వూరుకోదు. ఇంకా పెళ్లేవిటి! దిక్కుమాలిన యోచన గాకపోతే— నలభై ఏళ్ళలోగా గనుక 'ప్రేమ' లో పడకపోతే ఆ తరువాత ఆ పదం జోలికే వెళ్ళద్దని ఎవరో అన్నారని బెర్నార్డ్‌షా రాసినట్టు ఒకాయన ఓ ఉపన్యాసంలో అన్నాడు ఏమిటో! మనిషి దశల్లో పిన్న దశ కూడా ఒకటని బహు కుటుంబికుడొకాయన అభిప్రాయపడ్డాడు

ప్రేమించడమే మానవత్వం అన్నాడు మరో జ్ఞాని

కొత్తబట్ట కట్టనివాడు, కంట తడిపెట్టని వాడు, ప్రేమ అనే పదం జోలికి పోనివాడూ ఉండనే ఉండడట.

అవును

నామటుకు అది నిజం అనిపించింది

ప్రేమలో గనుక పడకుండా ఉంటే ఏమయ్యేదో గాని, అందులోపడ్డ నేరానికి పెళ్ళి చేసుకోకుండా ఉండిపోవలసి వచ్చింది దానివల్ల లాభమో, నష్టమో తేల్చుకునే స్థితికి ఇంకా రాకపోయినా, పెళ్ళి కాకుండా వచ్చిన బాధ్యతలు మాత్రం నన్ను మనిషిగా నిలిపాయి.

ఆ రోజులు తలుచుకుంటేనే నీరసం వచ్చి, లోజంతా మగతగా ఉంటుంది. కానీ మనస్సు మనం చెప్పినట్టు వినదు

—ఆ రోజు నేను పెద్ద చదువులకు వైజాగ్ వెళ్లేరోజు. బీకామ్ ఆనర్స్‌లో నాన్నగారు నాకు సీటు సంపాదించారు తెల్లవారి వెళ్తావనగా రాత్రి భోజనాల దగ్గర నాన్నగారు "నీతో కొన్ని విషయాలు మాట్లాడాలి. నా రూముకు రా" అన్నారు నా గుండె దడదడలాడింది. నాన్నగారు పెద్ద ఆఫీసరు చిన్న గుమాస్తాతో మాట్లాడినట్టు మాట్లాడుతారు. 'సరేనండి' అన్నాను. ఆనక గదికి వెళ్ళాను.

"కూర్చో" అన్నారు.

కూర్చున్నాను.

"నీకు ఇంటర్‌లో మార్కులు చాలా తక్కువ రావడంవల్ల మరే యూనివర్శిటీలోనూ సీటు దొరకలేదు అవధాన్లుగారి ధర్మమాని అక్కడ దొరికింది అవ్వనిసరిగా ఒప్పుకున్నాను. కారణం నీకు తెలుసు రేపు నువ్వు వెళ్తున్నావు మనకి ఆ వూళ్లో అప్పులుగాని, బంధువులుగాని, చుట్టా లుగాని, స్నేహితులుగాని ఎవ్వరూలేరు. ఉన్నదల్లా ఒక్క అవధాన్లుగారే! ఆ సంగతి గుర్తుంచుకో పోయినసారి, మొన్న వేసంగులకు కూడా నువ్వు అతని ఇంటికి వెళ్ళావు నాకు చాలా కోపం వచ్చిన మాట నిజమే అయినా, మొదటి తప్పుగా వది లేశాను ఇప్పుడు నువ్వు ఆ వూరు వెళ్తున్నావు మన గౌరవాలకు, ఆత్మాభిమానాలకు హాని కలి గేలా ప్రవర్తించక మనిషికి కావలసినది గౌరవం, మర్యాదా— నా ఉద్దేశంలో" అన్నారు.

"అలాగేనండి" అని తల వూపాను

"అంతే— అందుకే పిలిచాను" అని పక్క నున్న పేపరు చేత్తో తీసుకున్నారు నేను ఓ క్షణం అలాగే నిలబడి, బయటికి వచ్చేశాను రాత్రి పడుకోబోయేముందు అమ్మ కంట తడి పెట్టుకుని, "చెప్పినట్టు నడుచుకో నాయనా, మళ్ళీ ఆయనకు కోపం వస్తే ఎవరితరంకాదు ఏమిటో ఈ కష్టాలు నాకు వక్కగా నొక్క అన్న— వాడి వద్దనుంచి నే నెన్నడూ ఒక్కకానీ ఆశించ లేదు కానీ, ఇవన్నీ అనుకునేం ప్రయోజనం మేనమామ అక్కడున్నాడంటే ఆనందించడానికి పోయి భయపడవలసి వచ్చింది" అంది

"అసలేమిటమ్మా ఈ కష్టాలు" అన్నాను నేను

"ఏమో, ఏదో ఉద్యోగంలో తగాదాలు వచ్చా యట అంతే నాన్నగారు ఆ పూటే ఉద్యోగం మానేసి వచ్చేశారు ఈ పదేళ్ళనుంచీ మళ్ళీ వాళ్ళకి మనకి రాకపోకలులేవు ఈమధ్యన ఆ వూరెళ్ళి నువ్వు వాళ్ళింటికి వెళ్ళావని తెలిసి, నాన్నగారు ఎంత కోప్పడ్డారో తెలుసా" అంది. నేను తల వంచుకుని విన్నాను "ఈసారి జాగ్రత్తగా ఉండాలి ఆ వూళ్లో ఉండాలి కూడా నువ్వు" అంది అమ్మ భయంగా. నేను మౌనంగా వింటున్నాను

అమ్మ నిట్టూర్చింది

"నాకు వక్కగా నొక్క కోరిక ఉంది రమ పుట్టినపుడు నీ పెళ్ళాం అనుకున్నాం అది నా కోడలవ్వాలని ఉంది ఆ కోర్కె తీరే గీత ఉందో లేదో—ప్—అసలు దాన్ని చూసే పదేళ్ళయింది" అంది అమ్మ కన్నీరు తుడుచుకుంటూ

* * *

విశాఖపట్టణం జేరాను అవధాన్లుగారు కుది ర్చిన రూములో చేరాను ఆ పూట ఆయన బల వంతంమీద వాళ్ళింట్లో భోజనం చేశాను భోజనం చేశాక, తిన్నగా రూముకువచ్చి, బట్టలు మార్చు కుని మామయ్య ఇంటికి బయల్దేరాను రమని చూడాలన్న ఉత్కంఠ, చూడబోతున్నానన్న ఆనందం నాలో ఎక్కువయ్యింది. గుండె దడదడ లాడింది

వాళ్ళింటి గుమ్మం దగ్గర నిలబడ్డాను. తలుపు వోర వాకిలిగా తీసిఉంది తలుపు తొయ్యబోయే సరికి అవతలనుంచి ఎవరో తీశారు

"ఎవరు" అంటూ రమ వచ్చింది.

నా గుండె ఝల్లుమంది

రమ నన్ను చూసి సిగ్గు పడింది. ఆమె కళ్ళు మెరిశాయి పెదిమలు వణికాయి చెవుల జూకాలు వూగాయి.

జూకాలంటే నాకు భలే ఇష్టం.

రమ లోపలకు పరుగున వెళ్ళి అత్తయ్యను పిలుచుకు వచ్చింది. అత్తయ్య వస్తూనే నన్ను చూసి, "రావోయ్! ఏమిటి అలాగ బయటే నిలబడ్డావు" అంది నేను లోపలకువెళ్ళి కుర్చీలో కూర్చున్నాను అత్తయ్య కుశల ప్రశ్నలన్నీవేసి, "పనిమీద వొచ్చావా? ఏమిటి విశేషాలు?" అంది అవీ చెప్పాను.

"బాగుంది మా వూళ్లోనే నాలుగేళ్ళు ఉంటా వన్నమాట" అంది నేను 'నవ్వి వూరు'కున్నాను. "ఒక్కనిముషం ఆగు కాఫీ చేసిస్తాను" అని లోపలకు వెళ్ళింది నేను తలఎత్తి రమకేసిచూశాను. నాకేసి చూస్తున్న ఆమె కళ్ళు సిగ్గుపడ్డాయి. తలవంచుకుని, గోడకి ఆనుకుని నిలబడింది.

"బాగా చదువుతున్నావా" అన్నాను. నా గొంతు అనుకున్నంత ఉద్ధృతంగా రాలేదు. రమ ఫక్కున నవ్వింది "ఇప్పుడేగా ఇంకా స్కూళ్ళు తెరిచింది. అప్పుడే ఏమిటి" అంది నేను నాలిక్కరుచు కున్నాను ఛీ అనుకున్నాను కాస్త తెలివిగా మను లుదాం, తెలివి తేటలు చూపిద్దాం అనుకున్న పుడే సుద్ద తెలివి తక్కువతనం బయట పడు తుంది అత్తయ్య కాఫీ చేసి పట్టుకొచ్చింది. అది తాగి, గ్లాసు నేలమీద పెట్టేసరికల్లా మామయ్య వచ్చాడు నన్ను చూసి, లాంఛనంగా ప్రశ్నలువేసి, లోపలకు వెళ్ళిపోయాడు అతని రాయసంచూసి నాకు ఒళ్ళు మండింది కాస్సేపలాగే కూర్చుని లేచి, "అయితే నేను వెళ్ళొస్తాను" అన్నాను

"మంచిది" అన్నాడతను అత్తయ్య తల వూపింది నాకేసి చూస్తున్న రమ కేసి చూసి, రూముకు వచ్చేశాను. ఇకనుంచి వాళ్ళింటికి వెళ్ళ కూడదు అని ఘోరంగా నిర్ణయించుకోబోయి, అస్తమానూ వెళ్ళకూడదు అనుకున్నాను.

ఆరాత్రి చాలా సేపటివరకు నిద్ర పట్టలేదు. రమను నేను ప్రేమించాను.

ఆరాధించాను.

'నా జీవితం ఆమెతో తప్ప మరెవరితోనూ పంచుకోలేను' అని నిర్ణయించుకున్నాను—

—ఆలోచనలో నిద్ర ఎప్పుడు పట్టిందో తెలియదుగాని, సుశీల లేపేసరికి ఉలిక్కిపడ్డాను. "రాత్రంతా కుర్చీలోనే పడుకున్నారా" అంది సుశీల

"లేదు తెల్లవారుఝామున పడుకున్నానంతే" అన్నాను అవసరమైనచోట్ల అబద్ధం ఆడ టమనేది చాలా సునాయాసంగా జరిగిపోతుంది

రాత్రి గుర్తుకు వచ్చిన గతం నాలో నీరసాన్ని పోసింది యాంత్రికంగా కాలకృత్యాలు తీర్చు కుని, పేపరుచూస్తూ కూర్చున్నాను భోజనం చేశాక ఆఫీసుకు బయల్దేరాను మెట్లెక్కి మేడ మీదకు వెళ్లేసరికి నా రూముముందు నిలబడి, ఒకతను 'నమస్కారం సార్' అన్నాడు చేతుల జోడించి నేను తలతో నా నమస్కారం విషయం వూపించి, గదిలోకి వెళ్ళి కూర్చున్నాను. ఫ్యాన

# సాఫల్యం

ఆ చీటి తెచ్చి నా బల్లమీద పెట్టాడు. పేరు చదివాను.

"జాఫర్"

నా గుండె ఝల్లుమంది. వళ్ళు చల్లారిపోయింది పాతిక సంవత్సరాలకు ఆ పేరు వినకోకుండా విన్నాను. "రమ్మను" అన్నాను. అతను వచ్చాడు మరోసారి నమస్కారంచేసి, కూర్చోమంటే ఓ నిముషం మసిగి ఆనక కూర్చున్నాడు.

"ఏం పనిమీద వచ్చారు" అన్నాను.

అతను కొంచెంసేపు మసిగి, తను వచ్చిన పని బయటపెట్టాడు తను బియ్యే ప్యాసయినట్టు ఎక్కడా తనకు ఉద్యోగం దొరకనట్టు, తండ్రి లేనట్టు, తల్లిని పోషించవలసిన బాధ్యత తనమీద ఉన్నట్టు చెప్పి, సభ్యతకోసం తన కనుకొలకుల్లో అణగివున్న కన్నీటిని మధ్య వేలుతో తుడుచుకున్నాడు.

నా కళ్ళూ చెమ్మగిల్లాయి.

ఈ రకం గాథలు, కథలు నాకు కొత్తగాక పోయినా, అతను చెప్తున్నపుడు ఏదో ఒక రకమైన అనుభూతి కలిగింది నాలో. కారణం అతని పేరే నేమో! ఆ పేరుతో నా జీవితానికి కల సంబంధం, బాంధవ్యం అలాంటిది.

"సరే ఆలోచిస్తాను అప్లికేషను ఇచ్చివెళ్ళండి" అన్నాను. అతను టైపు చేయించి తెచ్చుకున్న అప్లికేషను ఫారం నా టేబులుమీద పెట్టి మరో సారి నమస్కరించి వెళ్ళిపోయాడు అప్లికేషను వైపు ఒకసారి చూసి దానిమీద పేపర్ వెయిట్ పెట్టాను. పక్కనున్న ఫైలుతీసి, ఆఫీసు పని లోకి జొరపడ్డాను నా బుర్ర మొద్దుబారింది ఆఫీసులో కూర్చో బుద్ధి కాలేదు రాత్రి గుర్తుకు తెచ్చిన గతాన్ని మళ్ళీ పునశ్చరణ చెయ్యాలని నా మనస్సు ప్రయత్నిస్తోంది

అదొక రకం మానసిక వ్యాధి.

నాకు అలాటపుడు పని చెయ్య బుద్ధి కాలేదు కుర్చీలోంచి లేచి, బయటికి వచ్చాను ఎకౌంటెంట్ వేసిన జోక్‌కి నవ్వబోతున్న వాళ్ళంతా నన్ను చూసి, తమ కార్యక్రమానికి అడ్డు వేసుకున్నారు. ఎకౌంటెంట్ ఇబ్బందిగా ముఖం పెట్టి, తను పనిలో నిమగ్నుడైనట్టు నటించి, "నాటేజ్ దిస్" అని ఒక ఫైలుని ప్రశ్నించాడు నేను తిన్నగా అతని దగ్గరకు వెళ్ళి, "నేను ఇంటికి వెళ్తున్నాను. ఏమైనా అర్జంటు కాగితాలుంటే ఇంటికి పంపండి" అని చెప్పి బయటికి వచ్చేశాను

ఇంటికి వచ్చి, బట్టలు మార్చుకుని పడ కుర్చీలో మేను వాల్చాను. మళ్ళీ నా మనస్సు స్వేచ్ఛగా గతంలోకి చొరబడింది.

"—నేను చేసుకున్న నిర్ణయం ప్రకారం మామయ్యలేని సమయాల పట్టిక తయారుచేసి, ఆ ప్రకారంగా వాళ్ళింటికి వెళ్ళేవాణ్ణి. అత్తయ్య చాలా ఆదరణతో మాట్లాడేది ఆరోజు నేను వాళ్ళింటికి వెళ్ళేసరికి ఏదో పనిమీద మామయ్య రాజమండ్రి వెళ్ళాడని చెప్పింది. అత్తయ్య ఆ పూట నన్నక్కడే భోజనం చేయమని బలవంతం చేసింది "నీ కిష్టమైన కూరేదో చెప్పు చేస్తాను" అంది వెంటనే నేను "బెండకాయ" అన్నాను బోలెడు బెండకాయ కూరతో ఆనాటి భోజనం ముగిసింది. అదే నేను వాళ్ళింట్లో భోజనం చేయడం అదే ఆఖరిసారి కూడా అయ్యింది ఆరోజంతా వాళ్ళింట్లోనే గడిపి, రాత్రి సినిమాకి కూడా వాళ్ళతోవెళ్ళి, పదిన్నరకు ఇంటికి వచ్చాను అప్పన్నగారు నాకోసం కుర్చీలో కూర్చొని ఉన్నారు "నీతో ఒక ముఖ్యమయిన విషయం మాట్లాడాలని వచ్చాను" అన్నారు నాతో మాట్లాడేదేమిటని ఆశ్చర్యపోయి, "చెప్పండి" అన్నాను.

"ఇది మీ గృహ సంబంధమైన విషయం అనుకో. అయినా మీ నాన్నగారికి నాకు ఉండే స్నేహంవల్ల కలగజేసుకోవలసి వచ్చింది" అంటూ ప్రారంభించారు

"నువ్వు మీ మామయ్యగారింటికి వెళ్ళడం తగ్గించాలి. తగ్గించడమేకాదు మానెయ్యాలి. మీ నాన్నగారు ఈ విషయంమీద నాకు ఇప్పటికి చాలా ఉత్తరాలు రాశారు. మీ నాన్నగారికోసం నీకు తెలియనిదికాదు. కోరి తలిదండ్రులతో వైరాలు పెంచుకోడాలు, పెట్టుకోడాలు మంచిది కాదు" అన్నారు. నాకు కోపం పెరిగిపోయింది. నన్ను అది చేయక, ఇది చేయి అనడానికియనెవరు అనిపించింది.

"ఈ విషయంలో నేను ఒక నిర్ణయానికి వచ్చానులెండి అసలు మా నాన్నగారికి, మామయ్యకు ఎందుకు వైరం వచ్చిందో మీకు తెలిస్తే చెప్పండి" అన్నాను.

ఆయన ప్రారంభించారు.

"ఆదిలో మీ మామయ్య, మీ నాన్నగారు పనిచేసే ఆఫీసులో గుమాస్తాగా ఉండేవాడు. మేనేజరుతో లాలూచీ అయి, మీ నాన్నగారిమీద ద్వేషం చూపించి, మేనేజరు మంచికోసం ఏవో చేసేవాడట. అవన్నీ నాకు సరిగా తెలియవు చివరికి వ్యక్తిదూషణ వరకూ వచ్చిందని మీ నాన్నగారన్నారు. ఆ తరువాత మానేశారు అంతవరకు నాకు తెలుసు. నువ్వీ వూరు వస్తున్నపుడు నిన్ను మీ మామయ్యా ఇంటికివెళ్ళనియ్యొద్దని నాకు ఖండితంగా రాశారు. అందుకని కలగ జేసుకోవాల్సి వచ్చింది" అన్నారాయన నేను ఇక ఆ విషయంమీద ప్రశ్నలు వేయకుండా వూరుకున్నాను

ఆ తరువాత కూడా వాళ్ళింటికి వెళ్ళడం మానలేదు ఒకనాడు అత్తయ్య నాతో అంది ఆమాట ఇదివరకే అమ్మ అంది


"రమ పుట్టినపుడు మీ అమ్మగారువచ్చి, మా కోడలు పిల్ల ఏదీ అని, చూసి, చక్కగ ఉంది. నల్లగా ఉంటుందేమో మా అబ్బాయినివ్వం అందా మనుకున్నాను. ఇక నాకే బెంగా లేదు మా వాడికి మంచి పెళ్ళాం దొరికింది అన్నారు ఎప్పటికయినా ఆవిడ కోరిక, నా కోరిక తీరితే దేముడికి వేయి దండాలు పెడ్తాను" అంది అత్తయ్య నేను తల వూపి, వూరుకున్నాను

మరోసారి వాళ్ళింటికి వెళ్ళేసరికి ఎవ్వరూ లేరు రమ ఏదో నవల చదువుతూ కూర్చుంది. నన్ను చూడ్డంతోనే కుర్చీలోంచిలేచి, "కూర్చోండి" అంది కూర్చుంటూ "మంచి నీళ్ళు కావాలి" అన్నాను. రమ లోపలకు వెళ్ళింది. మంచినీళ్ళు తెచ్చియిస్తూ, "మీ పెళ్ళటకదూ ఈ నెలం గుల్లో" అంది నేను ఉలిక్కిపడ్డాను. రమ కళ్ళల్లో నీరు నిలిచి ఉంది

"ఎవరన్నారు" అన్నాను.

"రాజమండ్రిలో సంబంధం చూశారట. మా నాన్నగారన్నారు" అంది. అందులో అబద్ధం లేదేమో ననిపించింది నాకు "చూస్తే చూడచ్చు. వాళ్ళు చూసినంతమాత్రాన్న మనం చేసుకోవాలని రూలుందేమిటి? నేను ఒకమ్మాయిని పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నాను ఆమె ఒప్పుకుంటే చేసుకుంటాను. లేకపోతే అంతే" అన్నాను. రమ కళ్ళు

45 వ పేజీ చూడండి



సిగ్గువేశాయి. "ఎవరు" అంది పెదిమమీదదొర్లిన సిగ్గును దాచుకుంటూ.

"నువ్వే" అన్నాను నేను నా గొంతు వణికింది గొంతు సరిచేసుకుని, మాట్లాడేలోగా అత్తయ్య వచ్చేసింది కాస్సేపు కబుర్లయ్యాక, "అన్నట్టు వారికి హైదరాబాదు టాన్స్‌ఫర్ అయ్యింది ఈ నెలాఖరుకు వెళ్ళిపోతున్నాం" అంది.

నా గుండె ఝల్లుమంది.

"నిజంగానా" అన్నాను.

"నిజమే" అంది అత్తయ్య.

నెలాఖరుకు సామానంతా సర్దుకుని, బయల్దేరారు ఆనాడు మామయ్య నాతో కొంచెం ఎక్కువ మాట్లాడాడు "మీమీదకాని, నీమీదకాని, నాకుగాని, మావాళ్ళకుగాని ఏ విధమైన కక్షలూలేవు ఏదో ఎవరి బ్రతుకులు వాళ్ళు బ్రతుకుతున్నాము నామీద లేనిపోని భావాలు పెట్టుకోక" అన్నాడు. ఆమాటలకు తాత్పర్యం ఏమిటో అర్థం కాలేదు. కాదు కూడా.

వాళ్ళు వెళ్ళిపోయారు.

రమ కళ్ళతోనే తన అశక్తతను వ్యక్తపరచింది మౌనంగా తలవూపి "వెళ్లొస్తాం" అంది. నేనూ తలవూపాను ఆరాత్రి నాకు నిద్ర పట్టలేదు

కాలం పాడిగా గడిచింది

*      *      *

బికామ్ ఆనర్స్ పరీక్షలు రాశాను. యాంత్రికంగా ఇంటికి చేరాను ఆ వేసంగుల్లోనే నా పెళ్లి ప్రయత్నాలు విపరీతంగా ప్రారంభమయ్యాయి అమ్మతో నా కోర్కె చెప్పాను అమ్మ కంట తడి పెట్టుకుంది "అనుకున్నంతా అయ్యిందిరా. ఇది ఇంతతో తేలదు ఎలా" అంది

"ఎలాగేవిటమ్మా నాన్నగారితో చెప్తేసరి లేకపోతే నే చెప్పనా" అన్నాను మొండి ధైర్యంతో.

"నువ్వొద్దు నేనే చెప్తాను" అంది అమ్మ ఆ రాత్రి చెప్పింది.

తెల్లవార్లూ పరిణామం ఎలా ఉంటుందోనని నేను భయపడుతూనే ఉన్నాను తెల్లవారింది. కాఫీలయ్యాక నాన్నగారివద్దనుంచి కబురు వచ్చింది రూముకు వెళ్ళాను

"కూర్చో" అన్నారు.

కూర్చున్నాను. ప్రారంభించారు.

"నీ నిర్ణయం నాకు చాలా ఆనందం కలుగజేసింది. పదహారేళ్ళు దాటిన కొడుకును స్నేహితుడిలా చూడాలని శాస్త్రాలు చెప్తున్నాయి అయితే నా నిర్ణయం నాది ఎవరిది ఎవరూ మార్చుకో నవసరంలేదు ఇదిగో ఈ ఆరువందలూ తీసుకో ఒక గంట వ్యవధి ఇస్తున్నాను నువ్వు నీ ఇష్టం వచ్చిన చోటుకు వెళ్ళొచ్చు. ఇక నా కొడుకుగా నువ్వు బాధపడ నవసరంలేదు మా కోర్కెలకు ఒప్పుకునిఉంటే ఉండు లేకపోతే వెళ్ళిపో. మహారాజులాగా వెళ్ళు" అన్నారు.

నాలో రక్తం వేడెక్కింది

టేబులుమీద డబ్బు తీసుకుని, వెంటనే బయటకు వచ్చేశాను అమ్మ వారించపోతే, నాన్నగారు బయటికివచ్చి, "వాడితో వెళ్ళాలనుంటే వాడితో వెళ్ళు. నీకు అభ్యంతరం చెప్పను. ఇక్కడ ఉండాలంటే వాడితో ఒక్క అక్షరం కూడా మాట్లాడకూడదు" అన్నారు శాపనం వదిలినట్టు.

# సాఫల్యం

12 వ పేజీ తరువాయి

అమ్మ మౌనంగా కన్నీరు వత్తుకుంది

నాకు కోపం ప్రకోపించిపోయింది. నా బట్టలు ఒక పెట్టెలోసర్ది బెడ్డింగు చుట్టి, అవి రెండూ పాలేరు నెత్తిమీద పెట్టి, అరగంటలో బస్టాండుకు చేరాను. వెంటనే బెజవాడవెళ్లే కారెక్కి బెజవాడవెళ్లి, స్టేషనులో కూర్చున్నాను నాన్నగారిమీద ఏదో కసి పుట్టింది నాలో నాలోని అహంకారం దెబ్బతింది హైద్రాబాదు బండెక్కి హైద్రాబాద్ చేరాను తిన్నగా హొటల్లో రూము తీసుకుని, స్నానంచేసి, చక్కగా ముస్తాబయి మామయ్య ఆఫీసుకువెళ్ళి, ప్యూను చేతిలో ఒక రూపాయిపెట్టి మామయ్య ఎడ్రసడిగి అతనింటికి చేరాను.

గడపలోనే రమ ఎదురయ్యింది.

నా తనువు పులకరించింది.

"ఓహో! రా బావా! ఇదేనా రావడం" అంది.

నేను కొయ్యబారిపోయాను.

రమ నన్ను 'బావా' అని ఎప్పుడూ సంబోధించలేదు అందులో విశాఖపట్టణంలో ఉండగా 'మీరు' అని సంబోధించేదల్లా ఒక్కసారి ఉన్నట్టుండి 'బావా నువ్వు' అనేసరికి ఏదోలా అనిపించింది

"అలా నిలబడిపోయావేం? అమ్మ అలా బజారు వెళ్ళింది. కూర్చో" అంది. యాంత్రికంగా కూర్చున్నాను

"ఏం? ఏదైనా పనిమీద వచ్చావా? లేక వూర్కెనే వచ్చావా? లేక లా చదువుదామని వచ్చావా" అంది

"పనిమీదే వచ్చాను నీతో మాట్లాడాలి" అన్నాను. నా గుండె దడదడలాడింది. రమ కళ్ళు విప్పార్చి నాకేసి చూసి, "చూశావా? నే మర్చిపోయాను నిన్ను చూసిన ఆనందంలో. అసలు నీతో నాకు పనివచ్చింది మీ వూరుకే ధైర్యంచేసి ఉత్తరం రాద్దామా అని ఆలోచిస్తున్నాను అంతలోనే నువ్వు వచ్చావు. ఆఁ అన్నట్టు నీకు పనన్నావు? ఏమిటి? అయితే ఒక పనిచెయ్యి సాయంత్రం పబ్లిక్ గార్డెన్స్‌కి రా. అయిదున్నరకివచ్చి అక్కడ క్యాంటీను దగ్గర ఉండు. నేను వచ్చేస్తాను" అంది. నేను అలాగే అనబోయి, గొంతు పెగలక తలవూపాను.

ఇంతలో అత్తయ్య వచ్చింది వస్తూనే నన్ను చూసి పరమానందపడింది కుశల ప్రశ్నలువేసి, "ఏమే బావకి కాఫీ ఐనా ఇచ్చావా" అంది.

"లేదమ్మా తాగేవచ్చుంటాడనుకున్నాను" అంది రమ నాకేసిచూస్తూ. "ఛ వూర్కో. వెధవకూతలూ నువ్వూ" అంటూ అత్తయ్య లోపలకు వెళ్ళిపోయింది నేను తలఎత్తి రమకేసి చూశాను.

రమలో మార్పు చాలా ఎక్కువగా ఉంది

బుట్ట లోలక్కులు తీసేసి, చెవులకు రింగులు పెట్టుకుంది రెండు జడలు వేసుకుని రెండు జడలకు రెండు నవరాలు పెట్టుకుంది గోళ్ళు కత్తిరించి రంగు వేసుకుంది. అలంకరణలోను, మాట తీరులోనూ ఇదివరకు రమకు, ఇప్పటి రమకు పోలికలేదు. లేనేలేదు.

నిట్టూర్చాను.

అత్తయ్య కాఫీ ఇచ్చింది. తాగి, రూముకు చేరాను నా మనస్సులో ఏదో ఆందోళన బయల్దేరింది. రమ ప్రవర్తన నన్ను నిరుత్సాహపరచింది నన్ను చూసి చూడడంతో సిగ్గుపడుతుందనుకున్నాను నేల చూపులు చూస్తూ "మీరు" అని మెత్తగా మాట్లాడుతుందనుకున్నాను పైట కొంగు వేలికి చుట్టుకుంటూ కళ్ళ చివరలనుంచి నన్ను చూస్తుందనుకున్నాను బుట్ట లోలక్కులు వూగేలా సున్నితంగా నవ్వుతుందనుకున్నాను. నా హృదయవీణను మీటుతుందనుకున్నాను

అంతా వూహాగానమే అయ్యింది


మనస్సంతా పాడిగా అయ్యింది

ఆలోచన తెమిలే లోగానే నిద్రపట్టి, మెలకువ వచ్చేసింది టైము నాలుగయ్యింది చకచకా స్నానంచేసి, మంచి బట్టలు వేసుకొని పబ్లిక్ గార్డెన్స్‌లో క్యాంటిన్‌ముందు చేరాను

నిముషాలు గంటలయ్యాయి.

చివరికి అయిదున్నరయ్యింది

రమ మరో పావుగంటకి వచ్చింది చక్కని నీలం రంగు బట్టలు వేసుకుంది నీలం ఎంత



'కాఫీ యివాళ చాలా బావుంది సుమీ..'
'బాగోపోతే, మీరు అరుస్తారని...పదేపదే రుచిచూసి మరీ తెస్తే...బాగోదూ మరి?...'

# సాఫల్యం

బాగున్నా, బాలా నల్లేరంగు ఆకువచ్చ అవడం వల్ల కాస్త నిరుత్సాహపడ్డాను. రమవస్తూనే "ఆలస్యం అయ్యిందికదూ" అంది

"ఏమ్పీలేదు" అన్నాను.

ఇద్దరం వచ్చటి గడ్డిలో కూర్చున్నాము నేను చెప్పదలచుకున్న విషయం ఎలా ప్రారంభించాలో వూహించుకుంటూ రమకేసి చూశాను రమ ఎవరికోసమో చూస్తున్నట్టనిపించింది "ఎవరైనా వస్తారా" అన్నాను.

"అవును" అంది మళ్ళీ నేను మాట్లాడేలోగా, "బావా నీతో అతి ముఖ్యమయిన, నా జీవితానికి సంబంధించిన విషయం మాట్లాడాలని అసలు నీకు ఉత్తరం రాద్దామనుకున్నాను అదృష్టంకొద్దీ నువ్వే వచ్చావు" అంటూ ప్రారంభించింది

"ఈ వూరు వచ్చిన నాలుగు నెలలకు నాకు ఒకతనితో పరిచయం అయ్యింది అతని పేరు జాఫర్ మనిషి చాలా మంచివాడు మా పరిచయం అభివృద్ధి అయ్యింది ఇద్దరం ప్రేమించుకున్నాము రేపు జూన్‌లో పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నాము ." అని గాలి పీల్చుకోడానికి ఆగింది.

నా క్రింద భూమి కదిలి నట్టయ్యింది కళ్ళు బైర్లు కమ్మాయి

రమ నాకేసి చూడలేదు గడ్డిని చేత్తో తడుముతూ చెప్పుకుపోతోంది

"రేపు జూన్‌లో ఇద్దరం బొంబాయి వెళ్ళిపోతున్నాం గిట్టనివాళ్ళు దిన్నె లేచిపోవడం అంటారనుకో అనుకున్నా నాకు భయపడే అలవాటూలేదు, అవసరమూలేదు అమ్మకి నాన్నకి చెప్తే వాళ్ళు ఈ పెళ్ళికి ఎలాగూ ఒప్పుకోరు వాళ్ళు ఒప్పుకోనందువల్ల ఆగదు ఆకాడికి వాళ్ళతో చెప్పి, రభస చేయించడం ఎందుకు? ఒక ఉత్తరం రాసి పెట్టిపోతే పోస్టులో వేసో వెళ్ళిపోతే సరిపోతుంది . అసలు మనకి జ్ఞానం రాకముందే అయితే మన జీవితపు బాట మన పెద్దవాళ్ళు వెయ్యొచ్చు కానీ మనకి జ్ఞానం వచ్చాక, మనలో కోర్కెలు పుట్టాక, మన బాట నిర్మించుకునే శక్తి మనలోనే పుట్టాక ఆ కోర్కె, ఆశ, వూహ, వయస్సు అన్నీ వచ్చాక మన బాట మనమే నిర్ణయించుకుంటే ఆనందం, తృప్తి ఉంటాయి. ఏమంటావు?" అంటూ తలెత్తి నాకేసి చూసింది.

నేనేమనగలను?

"ఏం? అలా ఉన్నావేం? చేయరాని పని చేస్తున్నాననా? ఏం చెయ్యను? అన్నిటికి భగవంతుడే దిక్కు. దొంగతనం చేసేవాడు తన పని నిర్విఘ్నంగా జరగాలని దేముడికి మొక్కుకుంటే ధనవంతుడు తన డబ్బు ఎవరూ దోచుకు పోకూడదని దండం పెట్టుకుంటాడు. అలాటపుడు భగవంతుడు తనకెలా తోస్తే అలా చేస్తాడు. అంతకన్నా ఏం చేస్తాడు? ఏదైనా అంతే ఇలా జరుగుతుందని నేను అతనితో నాకు పరిచయం అయ్యేవరకు అనుకోలేదు" అంది.

నేను ముఖం రుమాలుతో తుడుచుకున్నాను.

రమే మళ్ళీ ప్రారంభించింది

"ప్రేమ అనేది కేవలం దివ్యానుభూతి నువ్వు విశాఖపట్నంలో వచ్చిన రోజుల్లో మనం టే నాకు అభిమానం, ఆపేక్ష ఉండేవి అప్పటికి ప్రేమ అనే పదానికి అన్వయం తెలియని వయస్సేమో! అమ్మా, నాన్న దోహదంఇస్తే అది ప్రేమగా మారునేమో తెలియదుగాని నాన్నగారు నాలో అలాటి వూహలు రానిచ్చేవారుకాదు. ఎప్పుడూ నిన్ను గురించి చాలా హీనంగా మాట్లాడేవారు నా బంగారుతల్లికి వాడేం ఖర్మ ఛ! వాడెందుకు పనికిరానివాడు, అనేవారు నిన్ను చేతకానివాడికింద సూచించేవారు దాంతో నీమీద నాకు ఒక రకమైన సానుభూతి, జాలి కలిగాయిగానీ, ప్రేమ కలగలేదు ఏదో పుస్తకంలో నీ కథ ఒకటి చదివాను కాలేజి మ్యాగజైన్ అనుకుంటా అవును మా స్నేహితురాలు వైజాగ్‌లో చదివి ఈ ఊరొచ్చింది వాళ్ళింట్లో చూశాను ఆ కథలో కేవలం నన్నే రాశావు ఆ కథ ఎన్నిసార్లు చదివానో నాకే తెలియదు అయితే ఏం? అందుకనే పెళ్ళిళ్ళు దైవ నిర్ణయాలు అంటారు పెద్దలు" అంటూ ఆగింది

ఈసారి గడ్డిని వేలుతో అటూ ఇటూ వూపుతూ తలవంచుకుని కూర్చోడం నా వంతయ్యింది ఇద్దరం అలాగే ఓ అయిదు నిముషాలు కూర్చున్నాము

జడ్జి: నువ్వు దొంగతనం చేయటానికి కారణం ఏమిటి?

దొంగ: ఇంట్లో ఎవ్వరూ లేరని చేశాను సార్.

కె బాలసుబ్రహ్మణ్యం (పుత్తూరు)

"అ! వస్తున్నాడు" అంటూ రమ లేచింది నేను గమ్మున లేచి, అటు చూశాను ఒక సన్నటి పొడుగాటి అతను వచ్చాడు రమ అతన్ని నాకు పరిచయం చేసి, "ఇతనే పేరు జాఫర్" అంది అతను రెండు చేతులు జోడించి నాకు నమస్కరించాడు యాంత్రికంగా నేనూ నమస్కరించాను

"ఇతనే మా బావ" అంది రమ

అనక ముగ్గురం కూర్చున్నాము మళ్ళీ రమ ప్రారంభించింది

"ఎవళ్ళతోనయినా ఒక్కళ్ళతో మేము ఇలా వెళ్ళిపోతున్న సంగతి చెప్పకుండా వెళితే కేవలం లేచిపోయినట్టవుతుందని నీతో చెప్పాలనుకున్నాం. చెప్పి వెళితే లేచిపోనట్టు కాదని కాదనుకో — ఏమిటో కొంత సంతృప్తి" అంది

నా మనస్సు మొద్దుబారిపోయింది

అతనికేసి చూశాను అతను నాకేసి చూసి, సిగ్గుపడినట్టు నవ్వి, "మిమ్మల్ని గురించి రమ రోజూ చెప్తుంది మీతో చెప్పి, మీ సలహా తీసుకునే చెయ్యాలని నిర్ణయించుకున్నాం" అన్నాడు. ఇక నా వంతు వచ్చింది.

గొంతు సరి చేసుకున్నాను

"చేసే పనులు మంచివైనా, చెడ్డవైనా ఆత్మ ధైర్యంతో, నమ్మకంతో చేస్తే దానివల్ల వచ్చే కష్టనష్టాలకు మనం బాధ్యుల మవుతాం. దాని వల్ల మనస్సుకి ఒక సంతృప్తి ఉంటుంది" అన్నాను. వాళ్ళిద్దరు అవునని తలవూపారు మళ్ళీ నేను ప్రారంభించాను

"మీ ఇద్దరికి ఘనమైన పార్టీ ఇస్తాను మీ కోర్కెలు సఫలమవ్వాలని భగవంతుణ్ని కోరుకుంటాను రండి ఇక పోదాం" అన్నాను లేచి నిలబడుతూ. వాళ్ళూ లేచారు ముగ్గురం దగ్గరగా ఉన్న ఒక హోటలుకువెళ్ళి ఫలహారాలు తీసుకున్నాము అక్కడనుంచి చిన్నగా ఒక షాపుకువెళ్ళి రెండు ఉంగరాలుకొని "మీ ఇద్దరికి నా కానుక" అంటూ ఇద్దరికీ చెరోటీ ఇచ్చాను

"మీరే తొడగండి" అన్నా డతను వెంటనే రమ తన కుడి చేయి జాపింది నేను ఆమె కుడిచేతి మధ్య వేలికి తొడిగాను ఆమె స్పర్శ నాలో ఏవిధమైన మార్పూ తేలేదు అతను కూడా తన కుడి చేయి ముందుకు జాపాడు అతని వేలికి కూడా తొడిగాను నా హృదయం ఝల్లుమంది అతని చేతిని నా చేతిలోకి తీసుకుని ఆప్యాయంగా నొక్కుతూ, "విష్ యూ ఎ హేపీ ఫ్యూచర్" అన్నాను

ఆ సమయంలో యాభై ఏళ్ళ వాడినేమో అనిపించింది నా హృదయం విచిత్రాను భూతిపొందింది.

"థాంక్యూ" అన్నా డతను

తరువాత టాక్సీలో ఇద్దరూ ఎక్కారు

"ఎప్పుడం బావా! మళ్ళీ నిన్నుచూసే అదృష్టం కలగాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను" అంది రమ అతను కూడా చేతులు జోడించి, నమస్కరిస్తూ "శలవండి" అన్నాడు

టాక్సీ కదిలిపోయింది

నా హృదయం ఎండిపోయింది

యాంత్రికంగా నా రూముకు చేరాను ఏ నిధి కోసం, పెన్నిధికోసం తలిదండ్రులతో వేరుపడి వచ్చానో అది కరువయిపోయింది నా గాలిమేడలు భగ్నమై తగలడిపోయాయి ఇక తిరిగి ఇంటికివెళ్ళడమనేది జరగనిపని నాన్నగారి పద్ధతి, నాకు తెలుసు మనిషితో కసివస్తే మళ్ళీ ఆ శవాన్ని కూడా చూడరు ఇక నాకు గతి ఏమిటో! ఉభయభ్రష్టత్వం వచ్చింది

ఉపరి ఏమిటో!!

భవిష్యత్తు ఎలా నిర్ణయం చేసుకోవాలో అర్థం కాలేదు

రాత్రంతా కన్నీటితో గడిచింది

*　　　*　　　*

తెల్లవారింది నా జీవితంలో నూతన అధ్యాయానికి అదే తొలిరోజు ఇక హైదరాబాద్ వదలి ఏ వూరు వెళ్ళాలి?

వెళ్ళి ఏం చెయ్యాలి?

అన్నీ ప్రశ్నలేగాని దేనికీ సమాధానంలేదు,

ఏడుద్దామంటే ఏడుపు రాలేదు

కన్నీరు కరువయ్యింది

—ఆపైన గతాన్ని గురించి ఆలోచించడానికి మనస్సు ఒప్పలేదు మడత కుర్చీలోంచి లేచాను రమ ఎలా ఉండి ఉంటుందో గుర్తు తెచ్చుకోవాలనుకున్నాను రమ రూపం నా కళ్ళ ఎదుట నిలిచింది కానీ అది ఆనాటి రూపమే, ఆ రూపాని ముసలితనం అంటగట్టి వూహించబోయాను.

మనస్సు ఎదురు తిరిగింది

అందుకే ఒక పసిపిల్లవాడు చనిపోతే ఆ ఇంట్లో ఎప్పుడూ చంటిపిల్లాడు లేని కొరతే ఉండటం

అన్నాడో కవి. ఎప్పుడు ఆ పసిపాపని గుర్తుకు తెచ్చుకున్నా ఆ వయస్సులోనే కనబడతాడట అతని పూహాశక్తి ఎంత గొప్పదో!!

అసలు ఆ కవి ఎంత తెలివైనవాడో!!

తలుపు తీసుకుని పెరట్లోకి వెళ్ళి మంచం వాల్చుకుని నేను వాల్చాను.

తగణిల సేతుబంధనంవల్ల ప్రయోజనం ఉండదంటారు కాని ఎవరూ మానరు. వాళ్ళు మానుదామనుకున్నా వాళ్ళ మనస్సు ఒప్పుకోదు.

ఆలోచించి వదిలిన దగ్గర్నుంచి నా మనస్సు మళ్ళీ గుర్తుకు తేవడం ప్రారంభించింది

. ...హైదరాబాదునుంచి తిన్నగా వైజాగ్ వెళ్ళాను. జరిగినదంతా—హైదరాబాదులో జరిగినది తప్ప— అవధాన్లు గారితో చెప్పాను తనకు ఉత్తరంవచ్చినట్టు ఆయన చెప్పారు. జరిగినదానికి చాలా విచారించారు.

"అయితే ఏం చేద్దామనుకుంటున్నావు" అన్నారు.

"ఉద్యోగం" అన్నాను. అంతకుమించి ఆయనతో ఏ విషయాలు మాట్లాడాలో తెలియలేదు నా ప్రవర్తన ఆయనకు కూడా నచ్చినట్టు గ్రహించాను. పెద్ద ఈయనను నచ్చేలా మనం ప్రవర్తించాలి రూలేమైనా ఉందా అనుకున్నాను. ఇక ఆయనతో సంబంధం పెట్టుకోకూడదనుకున్నాను.

విశాఖపట్టణంలో ఒక కంపెనీలో ఉద్యోగం సంపాదించాను ఉద్యోగంలో చేరినవాడు అమ్మ పేర ఒక ఉత్తరం రాశాను. జరిగిన దానికి చాలా విచారిస్తున్నానని కూడా రాశాను. రమ విషయంలో నేను పొందిన అపజయం మాత్రం రాయలేకపోయాను.

వారం రోజులకు ఒక జవాబు వచ్చింది. అది నాన్నగారివద్ద నుంచి వచ్చింది. వణికే చేతులతో విప్పి చదివాను నాలుగే నాలుగు పంక్తులున్నాయి.

"—ఏ క్షణం మా గడపలోంచి అడుగు బయట పెట్టావో, ఆ క్షణంనుంచే నీకూ, మాకూ సంబంధం తీరిపోయింది అంత ధైర్యసాహసాలతో రంగంలోకి దూకినవాడివి అప్పుడే రాజీకి రావడం బాగులేదు. అసలు రాజీకి రావడాన్నే నే నొప్పను. 'ఆరంభింపరు నీచ మానవులు' అన్న పద్యం నీకు తెలియకపోతే తెలిసినవాళ్ళ దగ్గర నేర్చుకో. ఆస్తిలో నీకు రావలసిన వాటా ఏనాటి వెలాఖరుకు అవధాన్లుగారి ద్వారా ముట్టుతుంది." అని ఉంది

నా మనస్సుకు కలిగిన గాయానికి కారం రాసినట్టు అయ్యింది. తెలియని ఆగ్రహం ఆవేశం వింది. కన్నకొడుకుతో ఏమిటీ పంతం—వెళ్ళిపోతే పొమ్మంటారా.

నా ఉడుకురక్తం విపక్షరాజ్యావాన్ని కలుగచేసింది.

వారం తిరిగేసరికి పదివేలు నా వాటాకి వచ్చినట్టు అవధాన్లుగారు చెప్పారు.

ఏం లాభం !!

విశాల ప్రపంచంలో అంత చిన్నవయస్సులోనే నేను ఏకాకిని ఇంత నిక్రృష్ట బ్రతుకు ఎందుకు? దేముడు నన్నెందుకు పుట్టించాడో బోధపడలేదు.

చేస్తున్న ఉద్యోగం మానేశాను విశాఖపట్టణం వదిలేసి బొంబాయి వెళ్ళాను రమ, జాఫర్ కనబడరేమోనని పదిరోజులు గాలించాను నా పిచ్చిగాకపోతే వాళ్ళు కనిపిస్తే మాత్రం నాకు ప్రయోజనం ఏమిటి ?

అటునుంచి హైదరాబాద్ చేరాను తిన్నగా మామయ్య యింటికి వెళ్ళాను కనీసం వాళ్ళని పరిహసిద్దామనిపించింది మా మామయ్య మాననీయంగా చాలా దెబ్బతిన్నాడు నన్ను చూసి కంటతడి పెట్టుకున్నాడు.

"రాజా ! ఒక్కగా నొక్క కూతుర్ని ఎన్ని కష్టాలు పడి దాన్ని పెంచామో ! ఎలా చేసిందో చూడు" అన్నాడు

అత్తయ్య వెక్కివెక్కి ఏడ్చింది.

వాళ్లను వోదార్చే స్థితిలో నేను.

మా అమ్మా నాన్నలకు నేనూ ఒక్కణ్ణే ! కానీ, నన్ను పోగొట్టుకున్నందుకు వాళ్ళు విచారిస్తూ ఉంటారా అన్నది అనుమానం నాన్నగారికి విచారం ఉండదు కానీ, అమ్మ మాత్రం విచారిస్తూ ఉంటుందనుకున్నాను. ఆపూట భోజనం చేయమని మామయ్య బలవంతం చేశాడు. నాకు చేయ బుద్ధి కాలేదు. అత్తయ్య, మామయ్య బ్రతిమాలినా ఉండకుండా రూముకు వచ్చేశాను.

ఇక నేను ఏం చెయ్యాలి ? అన్న ప్రశ్న మిగిలిపోయింది. ఉద్యోగం చేయాలన్న సమాధానం వచ్చినా అంత డబ్బుండగా ఉద్యోగం ఎందుకు అని పూరుకున్నాను.

తినడం మొదలెడితే గాదులు, తవ్వడం మొదలెడితే కొండలూ తరిగిపోతా యన్నారు పెద్ద వాళ్ళు. బ్యాంకులో ఎకౌంటు చిక్కి, సన్నగిల్లి, బక్కచిక్కి నీముగైపోయింది.

నాలో వేడి పుట్టింది.

అప్పటికి నో సంవత్సరం వెనక్కి పోయింది హైదరాబాదుకు, అక్కడి వాతావరణానికి స్వస్తి చెప్పి మద్రాసు చేరాను ఉద్యోగం కోసం ప్రయత్నముచేసి, ఒక నెలయ్యేసరికి ఒక కంపెనీలో ఉద్యోగం సంపాదించాను

మళ్ళీ బండి పట్టాలు ఎక్కింది.

నడక ప్రారంభించింది

—ఆలోచనలతో పరాకులో ఉండడంవల్ల సుశీల పిలుపుకు ఉలిక్కిపడ్డాను

"బాబయ్యగారూ ! మా క్లాసుపిల్లలు మహాబలిపురం వెళ్తున్నారు రేపు. నేనూ వెళ్ళొద్దా" అంది సుశీల పుస్తకాలు టేబులుమీద పెడుతూ.

"అలాగే వెళ్లమ్మా" అన్నాను.

సుశీల తువ్వాలు తీసుకుని స్నానానికి బయలుదేరేసరికి నేను స్నానం చేయలేదనే విషయం గుర్తుకు వచ్చింది. కుర్చీలోంచి లేచి, టేబులు దగ్గరకు వెళ్లాను. టేబులుమీదున్న పుస్తకాలు చూశాను. కాళిదాసు అభిజ్ఞానశాకుంతలం ఉంది చేత్తో పట్టుకుని, పేజీలు తిరగేశాను.

"కావ్యేషు నాటకం రమ్యం
నాటకేషు శకుంతలా
తత్రాపి . . . ."

నా మనస్సు నా చిన్ననాటి కాలేజి జీవితాన్ని గుర్తు తెచ్చింది. నాలుగో అంకం తీసి, అత్తవారి యింటికి వెళ్లే పడుచులు నడుచుకోవలసిన తీరు —కణ్వుడు శకుంతలకు చెప్పిన పద్యం చదివాను.

ఏమిటో !

సుశీల కూడా అత్తవారింటికి వెళ్ళవలసినదే!!

అందుకనే ఆడపిల్ల అన్నారు.

'కిరాయివాళ్ళపిల్ల కాసీ, కూవింటిపిల్ల కాదని అర్థంట ఆడపిల్లంటే !!

పేజీలు తిరగేశాను.

ఏదో కాగితం మడిచిఉంది

తీశాను. విప్పదీశాను.

ఉలిక్కిపడ్డాను.

ప్రేమలేఖ !! నా కళ్ళు యాంత్రికంగా చదివాయి.

—నిన్ను చూడందే ఉండలేను. నాలుగు రోజుల నుంచి కనబడడంలేదు జీవితంమీద విరక్తి పుట్టింది. పక్కమీదనుంచి లేవ బుద్ధికూడా కాలేదు. ఏమిట్రా అని స్నేహితులంతా అడిగారు. దేవదాసు వయ్యావా అన్నారు మా కాలేజీ మ్యాగజీన్‌లో పడిన నీ ఫోటోని మాస్తూ కూర్చున్నాను....

(స శే షం)


అన్ని వేళలయందు అందరూ!

"ఎంబ్రోసియా" వారి

పళ్ళరస పానీయములు



1. ట్రింకాల్ (ద్రాక్ష నిమ్మ, టొమాటో, అనాస, ఆపిల్ పళ్ళ రసములుకలది.)
2. ద్రాక్షరసం
3. నిమ్మరసం
4. అనాసరసం
5. మామిడిపళ్ళరసం
6. నారింజపళ్ళరసం

సిరప్‌లు

1. ద్రాక్ష 2 ఆరంజ్
3. రోజ్ 4. అనాస
5. రాస్‌బెర్రీ
6. సరస్‌పరిల్లా (సుగంధి)

వాడండి

అన్నిటికి మంచిది

అందరికి మంచిది

తయారుచేయువారు:

ఎంబ్రోసియా

క్యానింగ్ అండ్ ఫ్రూట్ ప్రాసెసింగ్
పోస్టుబాక్స్ నెం. విజయవాడ-1

హోల్ డిస్ట్రిబ్యూటర్లు :

A. L. సౌత్ ఇండియా

ట్రేడింగ్ కంపెనీ,

(కె వి మంగారాం అండ్ కంపెనీకి డిస్ట్రిబ్యూటర్లు)

శివాలయం వీధి, విజయవాడ-1.

# సాఫల్యం-2

భూపతి



నా శరీరం వణికింది వణికే చేతులతో ఉత్తరం మడిచి అందులో పెట్టేశాను ఏం చెయ్యాలో తోచలేదు కుర్చీలో కూర్చుని, ముఖానికి పట్టిన చమట తుడుచుకున్నాను ఇంతలో ఆఫీసు ప్యూను వచ్చి "అయ్యగారు, అమ్మగారు వస్తున్నారు" అన్నాడు గమ్మున లేచాను కంపెనీ యజమాని భార్యతో ఎందుకు వస్తున్నాడు ? ఆయన అసలు ఎప్పుడూ మా యింటికి రాలేదు అసలు మద్రాసు లోనే ఉండడు నెలకి నాలుగు రోజు లుంటాడు అలాటిది .

"రండి రండి" అన్నాను ఆయన నవ్వుతూ లోపలకు వచ్చాడు వాళ్లావిడకు నన్ను పరిచయం చేశాడు ఆవిడ నమస్కారం చేసింది ఇంతలో సుశీల వచ్చింది

"మా అమ్మాయి సుశీల" అన్నాను నేను.

సుశీల నమస్కారం చేసింది.

"ఏం చదువుతున్నావమ్మా" అందావిడ

"బియ్యే అండి" అంది సుశీల విషయ పరిగ్రహణ జ్ఞానం ఉన్న ప్యూను పరుగున వెళ్లి కాఫీ ఫలహారాలు పట్టుకువచ్చాడు ఆ తతంగం అయ్యాక, "రేపు మా పాప పుట్టినరోజు పార్టీకి, భోజనానికి మీరు యిద్దరూ తప్పక రావాలి" అందావిడ

"అవును" అన్నాడాయన

"అంతకన్నానా !" అన్నాను నేను వాళ్లిద్దరూ లేచారు "మేమిక వెళ్తాము రేపు మర్చిపోకండి" అనేసి, వెళ్లిపోయారు

"బాబయ్యగారూ, ఆవిడ ఏం చదువుకుంది ?" అంది సుశీల ఆ ప్రశ్న ఎందుకు వెయ్యాల్సి వచ్చిందో నాకు అర్థంగాక, "ఏం" అన్నాను "అబ్బే, ఏంలేదు బాగా చదువుకున్నావిడలా ఉంటేను" అంది

"యమ్ ఏ. సంస్కృతంతో బెనారస్ యూనివర్సిటీలో ఫస్ట్ వచ్చిందమ్మా ఆవిడ. రీసర్చి చేసింది కూడాను" అన్నాను.

"సుశీల కళ్లు ఆనందంతో మెరిశాయి "నేనూ యమ్ ఏ చదవద్దా" అంది "వో యస్ నువ్వు చదవకపోతే ఎవరు చదువుతారు" అన్నాను

*   *   *

రాత్రి మళ్లీ నా ఆలోచనలు ప్రారంభమయ్యాయి

సుశీలని అతి గారాబంతో పెంచడంవల్ల యిలా అయ్యిందా ! ఇప్పుడేం చేయాలి ? ఎలా చెప్పాలి? తెలియనట్టు ఫూర్కోవాలా ? తెలిసినట్టు నచ్చ చెప్పాలా ! నాకు బోధపడలేదు

సుశీలకు తల్లిపోలిక రాకూడదని వెయ్యి దేముళ్లకు మొక్కుకున్నాను వస్తుందేమోనని భయపడ్డాను

భయపడినంతా జరిగింది.

కర్తవ్యం తోచలేదు

సుశీల తల్లి నా కళ్లల్లో మెదిలింది

"—అవి నేను మధురలో ఉద్యోగం చేస్తున్న రోజులు మనస్సు రాయి చేసుకుని, జీవనోపాధికి సంపాదన ప్రారంభించాను ఆ రోజుల్లో ఒక కంపెనీలో వంద రూపాయలు యిచ్చేవారు ఉద్యోగంలో చేరిన నాలుగు నెలలకు శేషగిరి అనే అతనితో స్నేహం అయ్యింది అరవదేశంలో తెలుగు స్నేహితుడు దొరికేసరికి నా ప్రాణం లేచి వచ్చింది అతను గవర్నమెంటు ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటులో పని చేసేవాడు

ఒకరోజున నేను మీనాక్షి దేవాలయానికి వెళ్లాను గుళ్లోంచి బయటకు వస్తుండగా కళ్లు ఒకమ్మాయిని చూశాయి కాళ్లు ఆగి పోయాయి

ఆపిల్ల చక్కగా తలంటుకుని, జుట్టు చివర ముడి వేసింది నా కిష్టమైన ఆకుపచ్చని చీర కట్టింది నేనామెకేసి చూసేసరికి ఆమె నాకేసి చూసింది నేను యాంత్రికంగా అక్కడే నిలబడి పోయాను ఆమె తన తల్లితో వచ్చినట్టుంది ఆ యిద్దరూ దర్శనం చేసుకుని, బయటకు వచ్చే వరకు అలాగే నిలబడ్డాను ఆమె వెళ్లిపోయింది నేను నిట్టూర్చి, రూముకి చేరి మంచంమీద వాలిపోయాను

ఆపిల్ల నన్ను ఆకర్షించింది

పెళ్లి చేసుకుంటేనో అంది నా మనస్సు

అసలామె అరవపిల్లో, తెలుగు పిల్లో ! నేను అనామకుణ్ణి తలిదండ్రులు ఉన్నా—లేనివాణ్ణి నాకు పిల్లని ఎవరిస్తారు ? నాకు అమ్మా, నాన్న గారు గుర్తుకు వచ్చారు

నా మనస్సు మథనపడింది

ఎలాగయినా సరే వూరు వెళ్లి తలిదండ్రులతో రాజీపడి తీరాలని నిర్ణయించుకున్నాను వెంటనే శలవు చీటీ రాసి, ఎక్కౌంటెంటు యింటికి పట్టుకెళ్లి యిచ్చి, రైలు ఎక్కాను

ఇంటికి చేరేసరికి మంచంమీద పడుకుని చుట్ట కాల్చుకుంటున్న నాన్నగారు నన్ను చూసి ఆశ్చర్యపోయారు కోపంతో ఆయన కళ్లు ఎర్రబడ్డాయి నేను ఎంత ప్రాధేయపడినా వినలేదు. అసలు నన్ను నోరు మెదపనివ్వలేదు

"సంవత్సరంన్నరయ్యాక మేము బతికి ఉన్నామో, చచ్చిపోయామో నీకు కావాల్సి వచ్చిందా!

పైగా తాను అన్నవాడలా వచ్చావా ? నీకు మా ఆస్తిమీదే గాని, మామీద అపేక్ష ఉందా! ఉండనగలవా ? నీకోసం సంవత్సరం కన్నీరు మున్నీరుగా ఏడ్చి, తిండి మాని, ఉపవాసాలు చేసి చేసి చచ్చిపోయింది మీ అమ్మ ఇక నే నంటావా . . ఇవాళో రేపో ..

నా నెత్తిమీద కొండ విరిగిపడి నట్టయింది.

నా బ్రతుకు ఎంత చెడ్డదో!

తల్లిని పోగొట్టుకున్నాను.

నాన్నగారు తిట్టిన ప్రతి తిట్టూ నాకు ఒక ప్రాయశ్చిత్తం అనిపించింది నాన్నగారు కన్నీరు తుడుచుకున్నాడు. ఆయన కంటతడి నే నెప్పుడూ చూడలేదు

"వెన్నా . వెళ్ళిపో నీతో నాకు ఎప్పుడూ సంబంధంలేదు మళ్ళీ నీ ముఖం చూపకు వెళ్ళు " అన్నారు ఆ రోజంతా వీధి అరుగుమీద కూర్చున్నాను కరణంగారు వచ్చి "అబ్బాయ్! నువ్వు క్షమించరాని తప్పు చేశావు మీ తలిదండ్రుల మనస్సు గాయపరిచావు మీ అమ్మగారి మరణానికి నువ్వే కారణం మీ నాన్నగారి పద్ధతి నీకు తెలియనిది కాదు ఆయన మనస్సు మార్చడం అనేది చేయలేని పని" అని నచ్చచెప్పారు నన్ను వెళ్ళిపొమ్మని ఆయన చెప్పిందాని తాత్పర్యం

తిన్నగా మళ్ళీ మధుర చేరాను తాళం తీసి, మామూలుగా ప్రవేశించి మంచంమీద వాలిపోయాను కాస్సేపటికి శేషగిరి వచ్చాడు వస్తూనే "చెప్పా పెట్టక ఎక్కడికంటా మరు హారాత్తుగా వెళ్ళిపోయ్యారు ? మొన్న వేం యిల్లు మారాం ఆ సాయంత్రం వచ్చాను మీ రూముకి" అన్నాడు ఆహా అన్నాను నేను పొడిగా అతను బలవంతం చేసి తన యింటికి తీసుకు వెళ్ళాడు వాళ్ళమ్మగారు నన్ను చూస్తూనే "అదేవిటోయ్! యీమధ్యన రావడం మానేశావ్" అంది నేను నవ్వి వూరుకున్నాను. ఇల్లంతా శేషగిరి చూపిం

# సాఫల్యం

చాడు బాగానే ఉంది ఇల్లంతా చూశాక యిద్దరం బయట వరాండాలో కూర్చున్నాం శేషగిరి "ఉండు ఇప్పుడే వస్తా" అని లోపలకు వెళ్ళాడు. నేను గోళ్ళు గిల్లుకుంటూ కూర్చున్నాను ఇంతలో పక్క వాటా తలుపు తెరుచుకుంది తలెత్తి అటు చూసి ఉలిక్కిపడ్డాను

మీనాక్షి దేవాలయంలో చూసినమ్మాయి

నన్ను చూసి ఆమె కూడా ఉలిక్కిపడ్డట్టయింది గమ్మున లోపలకు వెళ్ళి, తలుపు వేసుకుంది ఓ రెండు నిముషా లయ్యాక మళ్ళీ తలుపు తెరుచుకుంది తల వంచుకుని ఆమె వీధి గుమ్మంవైపు వెళ్ళి నిలబడింది ఇంతలో శేషగిరి రెండు గ్లాసుల కాఫీతో వచ్చాడు

ఆ రాత్రి నాకు పిచ్చిపట్టినట్టయింది ఎందుకీ ఏకాకి బ్రతుకు ? అనిపించింది ఆత్మహత్య చేసుకుందా మనిపించింది కానీ అంత అదృష్టం నాకు లేదు నా అన్నవాళ్ళెవరూ లేరు అందరికీ తల్లీ తండ్రీ, అన్నా తమ్ముళ్ళూ, అక్కా చెల్లెళ్ళూ, బంధువులూ ఉంటారు నాకు ఎవ్వరూ లేరు ఇంత విశాల ప్రపంచంలో 'నా' అన్న దనికి నేను నోచుకోలేదు రాత్రంతా బాధ పడ్డాను ఏడ్చాను.

తెల్లవారింది

హోటలుకుపోయి కాస్త ఎంగిలిపడి, ఆఫీసుకు చేరాను ఎకౌంటెంటు నన్ను చూస్తూనే మండి పడ్డాడు "ఇన్నాళయితే ఎలా ? నీ కంతగా ఉద్యోగం చేయడానికి తీరుబడి లేకపోతే ఉద్యోగం మానివెయ్ అంతేగాని యిలాటివి కుదరవు" అన్నాడు ఆయనకు నచ్చచెప్పాను

ఆ సాయంత్రం మళ్ళీ శేషగిరి యింటికి వెళ్ళ బుద్ధివేసింది ఆత్మవిమర్శన చేసుకుంటే శేషగిరిని చూడడం కోసం కాదని, ఆ అమ్మాయిని చూడ్డాని

కని తెలిసింది. వెళ్ళకూడదనుకున్నా వెళ్ళకుండా ఉండలేకపోయాను

కొన్నాళ్ళు గడిచాయి.

ఆమెతో కొంత పరిచయం ఏర్పడింది ఆమె పేరు 'జయ'. ఆమెకు సినిమాలన్నా, నవలలన్నా, కథలన్నా తగని పిచ్చి ఎప్పుడూ వాటిని గురించే మాట్లాడేది. శేషగిరి వాళ్ళింటికి వెళ్ళినప్పుడల్లా జయకు నవలలు పట్టుకుని వెళ్ళేవాడిని ఆ నవలలు చదివి, వాటిమీద దీర్ఘ ఉపన్యాసాలు యిచ్చేది. శేషగిరి ఎప్పుడూ వింటూ కూర్చునేవాడే తప్ప, మాట్లాడేవాడు కాదు "ఆయనకు తలనొప్పి. సాధించడానికి అసలు చదవాలి చదవాలంటే వోపిక, యిష్టం ఉండాలి" అనేది జయ అతన్ని ఎత్తిపొడుస్తున్నట్టు శేషగిరి నవ్వి వూరుకునేవాడు.

కాలగమనంలో నాలుగు నెలలు గడిచాయి ఒక నాటిరాత్రి మళ్ళీ ఆత్మవిమర్శన చేసుకున్నాను కూర్చుని

జయను ప్రేమించినట్టు తేలింది

మళ్ళీ యీ ప్రేమలో పడ్డాను


అదేం పెద్ద తప్పుకాదు అయినా నా జాతకం అంత మంచిది కాదనే అనుమానం నాకు ఉంది లేదిగాక 'నా' అన్నవాళ్ళు లేనివాణ్ణి నాకు పిల్లనిచ్చే పిచ్చివాళ్ళెవరుంటారు ?

ఆవేశంతో తల గోడకేసి బాదుకున్నాను. ఏ జన్మలో పాపమో నన్ను యీ జన్మలో పీడిస్తోంది నాకు 'నా' అన్నవాళ్ళు కావాలి ఎలా ? కొనుక్కుంటే వస్తారా ? లేక ఎవరినైనా బ్రతిమాలితే నా వాళ్ళుగా ఉంటారా ! ఎలా ? ఈ ఏకాకిత్వాన్ని భరించడం ఎలా ? తప్పించుకునే మార్గం ఏమిటి ?

ఆ రాత్రంతా ఏడుపుతోనే గడిచింది తెల్లారి ఆఫీసుకి కళ్ళు తిరిగి పడ్డాను ఎకౌంటెంటు వెంటనే చేపట్టి, "అరె! ఇంత జ్వరంగావుంటే ఆఫీసుకు ఎందుకు వచ్చావు?" అన్నాడు ఇంటికి వెళ్ళమన్నాడు అతని భ్రమ గాకపోతే నాకు ఇల్లేది ? రూముకే వెళ్ళాను.

పడుకున్నాను శరీరమంతా సూదులు గుచ్చినట్టయింది తల పగిలిపోతుందనుకున్నాను కానీ అంత అదృష్టం చూసి చూసి నన్నెలా వరిస్తుంది. రాత్రికి రెండు వాంతులయ్యాయి నీరసం పట్టుకుంది చచ్చిపోవాలని దేముణ్ణి ప్రార్థించినా చస్తానేమో అని భయం వేసింది అది మానవత్వం కాబోలు "తండ్రీ, ఈ జ్వరం తగ్గేలా చూడు" అని దేముడికి దండం పెట్టుకున్నాను దేముడు నవ్వుకుంటు ఉంటాడు నాది మొండి ప్రాణం. తెల్లారుతూ కొంచెం నయమయ్యింది ఎకౌంటెంటు నా రూముకివచ్చి, "ఈ రెండ్రోజులూ విశ్రాంతి తీసుకో ఆదివారం కలిసివస్తుంది సోమవారానికి కాస్త తేరుకుంటావు" అన్నాడు ఆయనలో మంచితనం నా నీరసాన్ని కొంతమటుకు పోగొట్టింది ఆయన వెళ్ళాక శేషగిరి వచ్చాడు. బలవంతంమీద వాళ్ళింటికి అతనితో వెళ్ళాను వాళ్ళమ్మగారు కాఫీచేసి ఇచ్చారు పన్నెండింటికి వాళ్ళింట్లోనే కాస్త ఎంగిలి పడ్డాను.

మళ్ళీ రాయిలా అయ్యాను



ంయత్నిస్తే అంత సన్నిహితంగా రావడం మొదలు ట్టాను. ఆమెను ప్రేమించితే వివాహం చేసు కోడం అనేది జరగనిపని. ఏకాకినైన నాకు పిల్లని వ్వరు. అపాటిదానికి మళ్ళీ తెలిసి తెలిసి ఆ తెలివి క్కువ పని చేయడం ఎందుకు!

కాని మనస్సు చెప్తే వినేదికాదు. అదో వియంత. ఎందుకివ్వరు! మహరాజులా ఇస్తారు. అంది న్ను ఉత్సాహపరుస్తూ. ఉద్యోగంచేసే మగపిల్లాడు ట్నం లేకుండా పెళ్ళి చేసుకుంటానంటే కాదనే వరు? అని ధైర్యం చెప్పింది. ఒకనాడు నేనూ యు మాట్లాడుతూ కూర్చున్నాం. శేషగిరి సశక్తి వచ్చింది.

"నిజంగా నాకు ఆయన్ని చూస్తే భక్తి, గౌరవం కాలా మంచి నియమాలున్న మనిషి" అంది యు. నా మనస్సు ఏదో అసంతృప్తి పడింది.

రాత్రి ఇంటికి వచ్చేక, తర్కించుకున్నాను. జయ నన్ను ప్రేమించిందో లేక శేషగిరిని ప్రేమిం చిందో అనే సమస్య వచ్చింది. జయ అతనితో కన్నా నాతోనే ఎక్కువ మాట్లాడేది. అందుకని నన్నే ప్రేమించి ఉంటుందని నిశ్చయించుకున్నాను.

"ఆశయా బధ్యతే లోకం" అన్నారు. మనిషి ఆశావాది. రేపటికి ఏం జరుగుతుంది, ఏదో జరుగుతుంది అనే ఆశతో జీవిస్తాడు. నాకు మళ్ళీ ఉత్సాహం పుట్టింది. రోజూ సాయంత్రం శేషగిరి ఇంటికి వెళ్ళడం అనేది నిత్యకృత్యం అయ్యింది.

ఇలా కొన్ని నెలలు గడిచి, సేనంగులు వచ్చాయి. జయ బియ్యే ప్యాసయింది. ఆనాడు మా ఇద్ద రికీ పార్టీ ఇచ్చింది. నేను ఒక పెన్ను కొని ఆమెకు ఇచ్చాను. నే నిచ్చిన ఆకుపచ్చటి పెన్నుని చూసి చాలా ముచ్చటపడి, "ఈరంగంటే నాకెంత ప్రాణమో! మీకెలా తెలుసు నా కీ రంగంటే ఇష్ట మని" అంది. నేను నవ్వేసి పూరుకున్నాను. శేష గిరి ఏమీ ప్రజంటు ఇవ్వలేదు. నే నిచ్చినందుకన్నా, శేషగిరి ఏమీ ఇవ్వనందుకు నాకు భలే ఆనందం కలిగింది. జయ నన్నే ప్రేమించిందని స్థిరపరుచు కున్నాను.

*   *   *

ఒకనాటి సాయంత్రం వాళ్ళింటికి వెళ్ళాను జయ కనపడలేదు. శేషగిరి కూడా లేడు. శేషగిరి వాళ్ళమ్మగారు ఉంది. "కూర్చో నాయనా. వస్తాడు అంది." కూర్చున్నాను. జయ వాళ్లిల్లు తాళం వేసిఉంది. ఎక్కడికి వెళ్ళారో అనుకున్నాను. శేషగిరి తల్లి కాఫీ పట్టుకొచ్చి ఇచ్చి, "బాబూ! నువ్వు ఒక సహాయం చెయ్యాలి" అంది.

"ఏమిటండీ" అన్నాను నేను.

ఆవిడ కన్నీరు పెట్టుకుంది. నాకు విషయం ఏమిటో అర్థం కాలేదు. "ఏం జరిగింది" అన్నాను.

"ఏం చెప్పమంటావు నాయనా" అంటూ ప్రారంభించింది.

"అతి గారాబం చెయ్యడమే ఒక తప్పనుకుం టాను. వాడి చిన్నతనంలోనే వాళ్ళ నాన్నగారు పోయారు. వాడిని అల్లారు ముద్దుగా పెంచాను. కన్నతల్లి, నన్నా నా మాట మన్నించాలా!" అంది.

"ఏం? ఏమయ్యింది?" అన్నాను.

కోపంతో ఆవిడ కళ్ళు ఎర్రబడ్డాయి.

"ఏముంది! వెధవ! ప్రేమించాడట. సిగ్గు లేకపోతే సరి. ఆ జయను ప్రేమించాడట. దాన్నే పెళ్ళి చేసుకుంటాడట" అంది.

నా బుర్రమీద సుత్తితో కొట్టినట్లయ్యింది. ఆవిడ చెప్పుకు పోతోంది.

"రత్నంలాంటి మేనమామ కూతురుంది నాయనా చిన్నప్పుడే— అది పుట్టినపుడే అనుకున్నాము. ఆయన బ్రతికేఉంటే వీడి వీపు చీరి మరీ కూర్చో పెట్టును. మొన్న వాళ్ళ మామయ్య రాశాడు. ఆ ఉత్తరం చూపించి "సిరా" అంటే బయట పెట్టాడు, ఆపిల్లని ప్రేమించాడట. సిగ్గు లేని గాడిద—తల్లితో చెప్పడానికి నోరెలా వచ్చింది? అక్కడా పిల్లని వీడి పెళ్ళాం పెళ్ళాం అని అనడం వల్ల ఆ పిల్ల ఊహలు పెంచుకోదయ్యా! దానినోట్లో మట్టి పోస్తాడనమాట వీడు. నేను ఒప్పుకోను అన్నాను. ఒప్పుకోకపోయినా అంతే అన్నాడు." అందావిడ కళ్ళు తుడుచుకుంటూ.

"గట్టిగా చెప్పి చూడకపోయారా" అన్నాను.

"అన్నీ అయ్యాయి నాయనా. నిన్నంతా ఇంట్లో ఆరని అగ్నిహోత్రం. రోజంతా నేను భోజనం కూడా చేయలేదు. అయితేఏం? వాడికేంపోయింది. వాడిపట్టు వాడిది— ఆఖరి ప్రయత్నం నువ్వోసారి చెప్పిచూడు. వింటాడనే నమ్మకం లేదనుకో— అయినాసరే— ఒక్కసారి నాకోసం చెప్పి చూడు" అంది ఆవిడ. "అలాగేనండి" అన్నాను నేను.


రాత్రి ఏడింటికి జయ, శేషగిరి, జయవాళ్ళమ్మ ముగ్గురూ కలిసి వచ్చారు. అపూట శేషగిరి వాళ్ళిం ట్లోనే భోజనం చేశాను. భోజనాలయ్యాక, "శేష గిరి! నా రూముకు వస్తావా? చిన్న పనుంది" అన్నాను. "ఓ యస్! నీతో కూడా వో శుభవార్త చెప్పాలి" అన్నాడు. ఇద్దరం రూముకి చేరాము. నేను చెప్పేలోగా అతనే జయ, తను పెళ్ళి చేసుకో బోతున్న విషయం చెప్పి, "మా అమ్మ ఒప్పు కోటంలేదు. నువ్వు కూడా కొంచెం చెప్పిచూడు. ఆవిడ ఒప్పుకోకపోయినా ఫరవాలేదనుకో" అన్నాడు.

నేను నిట్టూర్చాను.

"ఇదేపనికి మీ అమ్మగారు నన్ను బ్రతిమా లారు. శేషగిరీ— నా మాట విను. మన మంచి చెడ్డలు మనకి తెలీవు. అవి పెద్దవాళ్ళకు వదలడం మంచిది. నేను అనుభవంమీద చెప్తున్నాను. నా విషయంలో అలాగే అయ్యింది. మా మేనమామ కూతుర్ని చేసుకోమన్నారు. నేనో పిల్లను ప్రేమిం చాను. ఆ పిల్లనే చేసుకుంటా నన్నాను. తలి దండ్రులతో పేరుపడి వెళ్ళిపోయాను. తీరా ఆ పిల్ల మరొకతన్ని ప్రేమించిందట. నాతో అంత చనువుగా ఉండేది. అది ప్రేమ కాదట. అంతే— అటు నేను తలిదండ్రులకు, ఇటు ఆమె ప్రేమకు, వివాహానికి కూడా దూరమయిపోయాను. మళ్ళీ మా వూరు వెళితే మా నాన్నగారు నా ముఖం చూడ్డానికి నిరాకరించారు. కనుక మనం ఇలాటి విషయాలు పెద్దవాళ్ళకు వదిలేస్తే మంచిది" అన్నాను.

శేషగిరి నవ్వాడు.

"ఒరేయ్! శవాన్ని, ఓ రోగిని, ఒక వృద్ధుణ్ణి చూసేసరికి సిద్ధార్థుడికి జీవితంమీద విరక్తి కలిగిందట. కానీ అవి చూస్తే ప్రతివాడికి విరక్తి కలుగుతుందంటావా? సిద్ధార్థుడు అవి చూడక పోయినా విరాగి అయ్యేవాడు. మన ప్రవర్తనలు, చేష్టలు మన ముదుట గీతనుబట్టి నడుస్తాయి.

ఫ్రూటోల
అన్నివేళలా అందరూసేవించి బలాన్ని, రోగ్యశక్తినిపొంది ఆరోగ్యంతో ఆనందించండి
తయారు చేయువారు:
ఇండియాక్యానింగ్ఇండస్ట్రీస్
విజయవాడ-3.
NVKA



అతిమూత్రరోగులందరికీ శుభవార్త
మూత్రము ద్వారా చక్కెర వెలువడుట "మెల్లిటస్" అతిమూత్రవ్యాధి. (Diabetes Mellitus) చక్కెరలేకుండ తరచుగా మూత్ర విసర్జన జరుగుట "ఇన్సిపిడస్" అతి మూత్రవ్యాధి (Diabetes Insipidus) అన బడును. అమిత ఆకలి, దాహము, శరీర మంతా పోట్లు, బరువు తగ్గిపోవుట ఈ వ్యాధి యొక్క ముఖ్య చిహ్నములు. ఇవిగాక, చర్మవ్యాధులు, దురద, మూత్రకోశము, కాలేయము బలహీనమగుట మున్నగునవి గూడ పొడసూపవచ్చును. వీటికి వెంటనే తగుచర్య తీసికొనకున్నచో దృష్టిమాంద్యము, నిద్రలేమి, కీళ్లవాతము, మానసిక శారీరక శ్రమలయందు అయిష్టత మున్నగువాటికి దారి తీయ వచ్చును. ఇటువంటి లక్షణములతో బాధపడుచున్న రోగులు, ఇన్‌జెక్షన్లు, కఠిన పథ్యములు, ఉపవాసము లు లేకుండ తమ వ్యాధిని నివారణ చేసు కొనుటకు తగిన ఉచిత వైద్యసలహా కొరకు మాకు వ్రాయవచ్చును. మించిపోక ముందే మాకు వ్రాయండి.
VENUS LABORATORIES (A. M.)
P. O. Box No. 587 Calcutta-4.

"దీనికి మనం ఏమీ చెయ్యలేము. అంతే—" అన్నాడు

శేషగిరి చెప్పింది నిజమే!!

మరి కాస్సేపు కూర్చుని, శేషగిరి వెళ్ళిపోయాడు

ఇదంతా కేవలం నా శనే నేమో అనిపించింది జీవితంలో ఇంకెన్నడూ ఈ ప్రేమ జోలికి పోకూడదనుకున్నాను నా బ్రతుకు బండబారిపోయింది జీవితం మోడైపోయింది

ముప్ఫయ్యేళ్ళయినా నిండా లేని నా బ్రతుకు ఎందు కిలా అయ్యిందో అని ఏడ్చాను వెర్రి ఆవేశంతో గోడనున్న వెంకటరమణుని పటంతీసి నేలకేసి కొట్టాను పక్కమీదపడి, వెక్కి వెక్కి ఏడ్చాను

"భగవంతుడా! చీమని దోమని పుట్టించి నట్టు నన్ను కూడా పుట్టించావా? నాకు సుఖ దుఃఖాలు, భాగ్య భోగాలు, కర్తవ్యాలు, అవీ లేవా? సంసార జీవితంరాదా? నాకు నా జీవితం సాఫల్యమయ్యిందని ఆనందించే అదృష్టం లేదా అనిఏడ్చాను

ఇలా యాంత్రిక జీవితం నే నెందుకు గడపాలి? నా అన్నవాళ్ళులేని జీవితం దుర్భరం దుర్భరమేకాదు అనవసరం అటువంటి బ్రతుకు బతికేకన్నా చచ్చిపోడం మేలు అవును అదే మేలు

కానీ చావెలా వస్తుంది?

చస్తేసరి

కాని అదెలా సాధ్యం

చావడానికి ధైర్యం కావాలి ఆమాటకువస్తే చావడానికి ధైర్యంలేని పిరికిపందలే ఈ లోకంలో బ్రతికే వాళ్ళందరూ ధైర్యం ఉన్నవాళ్ళు చావుకి ఎదురు వెళ్ళారు వెళ్ళారు నేనో పిరికిపందని చావడానికి నాలో సాహసంలేదు

ఆ రాత్రంతా పక్కమీద దొర్లుతూనే గడిపాను పిచ్చెక్కినా బాగుణ్ణనుకున్నాను కానీ ఎక్కదు అది మరీ అదృష్టవంతులకుగానీ ఎక్కదు అవును- ఈ లోకంలో చచ్చిపోయిన వాళ్ళ తరువాత పిచ్చి వాళ్ళే అదృష్టవంతులు

మళ్ళీ నా యాంత్రిక జీవితం ప్రారంభమయ్యింది

* * *

జయా శేషగిరుల వివాహం నిర్విఘ్నంగా జరిగిపోయింది శేషగిరి నిజంగా అదృష్టవంతుడేగాక విధిని శాసించినవాడనిపించింది నాకు అలాటి శక్తి కొంతమందికే ఉంటుంది నాకు లేని శక్తి అది వెంకటరమణుని పటం ఒకటి వాళ్ళకి బహుమతి ఇచ్చాను

పెళ్ళికి వాళ్ళ మేనమామ వచ్చాడు వచ్చి, విస్తారంగా మాట్లాడి వెళ్ళిపోయాడు అయితేనేం శేషగిరి తను చేయిదల్చుకున్నది చేశాడు పొందదల్చుకున్నది పొందాడు శేషగిరి తల్లి తన అన్న గారి కూతుర్ని నాకు ఇచ్చి పెళ్ళి చేద్దామనుకుంది "మన పిల్లకి అన్ని విధాలా తగినవాడు చక్కగా చదువుకున్నాడు మనవాడి స్నేహితుడు" అంది ఆయన తాచుపాములా లేచాడు "ఛ తల్లీతండ్రి తోడూ నీడా లేని ఏకాకి కిచ్చి పెళ్ళిచేస్తే రేప్పొద్దున్నవాడు ఎవరికీ తెలీకుండా పారిపోతే—అసలతను ఎవరో, వ్యవహారం ఏమిటో కూడా తెలీదు" అన్నాడు అతని మాటలు నాకు శూలాల్లా గుచ్చుకున్నా సత్యదూరాలు కావనిపించింది

# సాఫల్యం

మనోవ్యాధితో శేషగిరి తల్లి నాలుగు నెలలు తీసుకుని చనిపోయింది మరో రెండు నెలలయ్యేసరికి జయ తల్లి కూడా చనిపోయింది ఆ రాత్రి నాకు పీడకల వచ్చింది నాన్నగారిని చూడాలనిపించింది ఈపాటికయినా మనస్సు మారదా అనే ఆశ కలిగింది ఒకవారం శలవుపెట్టి విశాఖపట్టణం వెళ్ళాను అవధాన్లుగారు నన్నుచూసి చాలా ఆనందించారు "నీ జీవితం ఇంతతో ఇలా అవుతుందనుకోలేదు మీ నాన్నగారి మనస్సు మార్చడం కోసం శత విధాల ప్రయత్నించాను కానీ లాభం లేకపోయింది మొన్ననే వచ్చి వెళ్ళారు ఒకవారం ఇక్కడున్నారు నిన్ను గురించి అసలు ఒక్క ప్రశ్న కూడా వెయ్యలేదు" అన్నారు నాకు [illegible] కొట్టుకుని వద్దామనిపించింది

అవధాన్లుగారు నా వివాహ విషయం ప్రసక్తి తెచ్చారు "పెళ్ళి చేసుకోరాదుటయ్యా నువ్వు నీ మామయ్యకూతుర్ని చేసుకుంటానన్నావుకదా" అన్నారు నేను నిర్లిప్తంగా నవ్వి, "అదొక్కటే తక్కువ. నా జీవితానికి" అన్నాను ఆయన ఆపైన మాట్లాడలేదు ఆరోజు అక్కడఉండి మర్నాడు బయల్దేరి వచ్చేశాను

* * *

నాకు శేషగిరి, జయ, బంధువులు, ఆప్తులు అయ్యారు రోజూ వాళ్ళింటికి వెళ్ళేవాడిని వాళ్ళతో కబుర్లు చెప్పేవాడిని కాల గమనంలో కొంత ఉత్సాహం వచ్చింది వాళ్ళిద్దరూ అప్పుడప్పుడు "రాజా! పెళ్ళి చేసుకోకూడదు నువ్వు" అనేవారు కానీ నేను ఆ విషయాన్ని జీవితంలో ఎన్నడూ ఆలోచించకూడదనుకున్నాను

ఓ సంవత్సరం గడిచింది

జయకి కూతురు పుట్టింది ఆనాడు శేషగిరి నాకు పెద్ద పెటుసు పార్టీ ఇచ్చాడు "మీ మేనకోడలు ఇదిగో పేరూ అవి మీరే పెట్టాలి" అంది జయ ఉయ్యాలలో పాపని చూశాను. అచ్చు జయ పోలికేననిపించింది "పేరు మనం పెట్టేకన్నా వాళ్ళే వదిలేస్తే మనం 'పాపా' అని మనం పిలిస్తే వాళ్ళు ఎదిగే వాళ్ళయ్యాక వాళ్ళ పేరు వాళ్ళు పెట్టుకుంటారు" అన్నాను శేషగిరి కూడా నా మాటని బలపరిచాడు

గుడ్డిలో మెల్ల అన్నట్టు నాకు నా ఉద్యోగంలో కొంత ప్రమోషను వచ్చింది ఎందుకంటే ఆ డబ్బు ఎవరు తినను? ఆఫీసులో అయిదవగంటతోనే లేచి రూముకు వెళ్ళాలి అనే ఆత్రం ఉండేది కాదు నాకోసం కాచుకునే వాళ్ళెవరు? అందరికీ అయితే తల్లి తండ్రో, భార్య, పిల్లలో, [illegible] ఎదురుచూసే వాళ్ళుంటారు నాకు ఎవరూ లేరు అందుకని ఎక్కువ కాలం ఆఫీసులోనే గడిపే వాణ్ణి దానివల్ల నేను చక్కగా [illegible] చేస్తాననే నమ్మకం కుదిరి, పై ఉద్యోగానికి నన్ను మార్చారు శేషగిరి, జయ మాత్రం అభినందించారు [illegible]


కాలచక్రం మరో కొన్ని నెలలు తిరిగేసరికి శేషగిరిలో మార్పు కనిపించింది ఏమిటో ఎంత ఆలోచించినా [illegible] ఆలోచిస్తూ కూర్చునేవాడు [illegible] ముస్తాబయి, ఏవేవో [illegible] కుని తిరిగేది [illegible] నాలుగయినా [illegible]

[illegible]

[illegible] అనుకున్నాను


[illegible] అన్నాడు [illegible] తెలేదు నేను

(సశేషం)



# సాఫల్యం

భూపతి



## పెద్దకథ: 3 వ భాగం

(గత సంచిక తరువాయి)

మరో కొన్ని నెలలు గడిచాయి.

ఒకనాడు శేషగిరి ఇంటికి వెళ్ళాను "జయ లేదేమిటి?" అన్నాను అతను వంట చేసుకోడం చూసి

శేషగిరి కన్నీరు పెట్టుకున్నాడు. నేను ఆశ్చర్యపోయాను.

"లేదు. ఏదో వూరు వెళ్ళింది" అన్నాడు

నేను గడపమీద కూర్చున్నాను. శేషగిరి నిట్టూర్చి, "నువ్వు చెప్పింది వేదాక్షరాలనుకోరా. ఆనాడు నీమాట కాదన్నాను ప్రేమ, ప్రేమ అని గుడ్డివాణ్ణి అయ్యాను మేనమామ కూతుర్ని పెళ్ళి చేసుకుని అమ్మని ఆనందపరచినవాణ్ణి కాదు ఇటు నేను సుఖపడలేదు నాకు జీవితం మీద ఆశ సన్నగిల్లుతోంది" అన్నాడు నాకు ఏమీ అర్థం కాలేదు "ఏమిటి? అసలు ఏం జరిగింది" అన్నాను. శేషగిరి టూకీగా చెప్పాడు.

నేను ఉలిక్కిపడ్డాను

"ఛీ లేనిపోని అనుమానాలు పెట్టుకోక జయ అలాటి మనిషికాదు" అన్నాను. శేషగిరి నవ్వాడు. "నేను అలానే అనుకున్నాను కానీ మన కళ్ళు మనని మోసం చెయ్యవుగా!" అంటూ లేచి, పక్క గదిలోకి వెళ్ళి కొన్ని ఫోటోలు తెచ్చి చూపించాడు నా కళ్ళను నేనే నమ్మలేకపోయాను జయ పక్కన శేషగిరి స్థానంలో ఎవరో ఉన్నారు ఇంతవరకు ఎలా జరిగిందో నాకు బోధపడలేదు

"ఇది చాలావరకు నడిచింది రాజా దాన్ని దాని ఇష్టం వచ్చినట్టు తిరగనిచ్చాను. "స్త్రీ స్వాతంత్ర్య మర్యాతి" అన్న పదం వ్యర్థపదం అని వాదించాను కోరినంత డబ్బు ఇచ్చాను కానీ దాని బుద్ధి ఇలా పెడదారిన పడుతుందనుకోలేదు ఇది నలుగురికీ తెలిస్తే నేను ఎలా ముఖం ఎత్తుకుని తిరుగుతాను" అని కంట తడిపెట్టుకున్నాడు.

"పాపేది" అన్నాను.

"పనిమనిషి తీసుకువెళ్ళింది" అన్నాడు.

కాఫీ కాచాడు. ఇద్దరం తాగాము ముందు గదిలోకి వచ్చి కూర్చున్నాక, మళ్ళీ ప్రారంభించాడు "రాజా! ఈ విషయం నీతో చెప్పాలని రెండు మూడు నెలల్నుంచి ప్రయత్నిస్తున్నాను. ఇలాంటి విషయాలు పరాయివాళ్ళతో చెప్పడం అంత ఒక మనిషి ఎంత మానసిక బాధకు గురి అవుతాడో ఆలోచించు. కానీ, ఏం చేస్తాం. బ్రతికుండగా అమ్మను పెట్టిన క్షోభ ఇలా నన్ను నాశనం చేయక మానుతుందా!" అన్నాడు గోరంతలు కొండంతలుగా ఆలోచించడం శేషగిరికి ఒక అలవాటు. అరకంగా వూహిస్తున్నాడేమో అనుకున్నాను. కానీ ఆ పరిస్థితుల్లో మనస్సు ఎంత బాధపడుతుందో వూహించడం నాలాటి వాడికేమీ కష్టం కాదు. రమని నేను ప్రేమించి పెళ్ళి చేసుకుందామని వూహించినపుడు ఆ విషయంలోనూ అలాగే అయినపుడు నేను పొందిన బాధ గుర్తుకు వచ్చింది

ఆరాత్రి పదకొండింటివరకు శేషగిరి ఏవేవో వేదాంత ధోరణిలో కబుర్లు చెపుతూనే ఉన్నాడు. వాణ్ణి ఓదార్చి, రూముకు చేరేసరికి పన్నెండయింది ఆ తరువాత నెలరోజులు గడవకముందే శేషగిరికి తిరుచునాపల్లి ట్రాన్స్‌ఫర్ అయ్యింది. వెళ్ళేముందు నాతో కాసేపు మాట్లాడాడు. మనిషిలో హుషారు పోయింది వేదాంతిలా తయారయ్యాడు "రాజా, ఉత్తరం రాస్తే సమాధానం రాస్తావా? ఆపదలో ఆదుకునేవాడె స్నేహితుడు అంటారు నా కేదైనా ఆపదవస్తే ఆదుకుంటావనే ధైర్యంతో వెళుతున్నాను" అన్నాడు.

"ఛ ఏమిటా చాదస్తం" అన్నాను

"వెళ్ళొస్తామండి" అంది జయ శేషగిరి పాపను నా దగ్గర్నుంచి తీసుకుని "మావయ్యతో వెళ్ళొస్తామని చెప్పమ్మా" అన్నాడు పాప కేరింతలుకొడుతూ చెయ్యి వూపింది నా శరీరం పులకరించింది. కళ్ళు చెమర్చాయి

వాళ్ళు వెళ్ళిపోయారు

* * *

నా జీవితం మరీ పాడి అయిపోయింది వారానికి ఒక్క ఉత్తరమైనా శేషగిరి రాసేవాడు అంతా వేదాంతమే!! వీలున్నంతవరకు అతన్ని ఉత్సాహపరుస్తూ రాసేవాడిని

ఓ నాలుగు నెలలు గడిచాయి

ఉన్నట్టుండి శేషగిరి వచ్చాడు "నీతో ముఖ్యమయిన పనుండి వచ్చాను" అన్నాడు వెంటనే ఆ పూట శలవు పెట్టాను ఇద్దరం కాఫీతాగి, రూముకు చేరాము శేషగిరి మౌనంగా కన్నీరు కార్చి, తుడుచుకున్నాడు నేనతనికేసి చూశాను. అతని ప్రాణాలు కళ్ళల్లో ఉన్నాయి మనిషి చిక్కి శవంలా అయిపోయాడు మానసిక ఆరోగ్యం లేని వాడిని ఔషధాల్లో పాతేసినా పిసమెత్తు ప్రయోజనం ఉండదు

"అంతా అయిపోయిందిరా రాజా! నిన్న పొద్దున్నతో ఋణానుబంధం తీరిపోయింది నాతో తనకి సౌఖ్యం లేదని చెప్పింది పొరపాటు సరిదిద్దుకునే సమర్థత, తెలివి తనకు ఉన్నాయంది విడాకుల పత్రాలు తెచ్చింది వాడూ వచ్చాడు సంతకం పెట్టమంది పెట్టేశాను అన్నీ అయిపోయాయి" అన్నాడు వెక్కి వెక్కి చంటి పిల్లాడిలా ఏడుస్తూ.

"ఎంత పని చేశావ్" అన్నాను నేను.

"అంతకన్నా ఏంచెయ్యగలను? ఏం చెయ్యాలి? రాజా! తల్లిని పెట్టిన క్షోభకు నాకీ శిక్ష చాలదురా చాలదు" అన్నాడు కాస్సేపాగి, "రాజా! నువ్వు ఆజన్మాంతం వివాహం చేసుకోవద్దు.

ప్రత్యామ్నాయంగా ఉండినా—జీవితాన్ని మలినం చేసు కోక— నా మాట విను" అన్నాడు ఆవేశంతో.

"మరి పాప సంగతి?" అన్నాను నేను.

శేషగిరి కన్నీరు తుడుచుకున్నాడు.

"ఆ ఒక్క వరం ఇచ్చింది. పాపను నాకు ఇచ్చింది" అని దీర్ఘంగా నిట్టూర్చి, "అవున్లే— స్వేచ్ఛ కోసం అది పోతుంటే మళ్ళీ ఈ ప్రతి బంధకం ఎందుకు? నేను అడగకపోతే పాపని ఏ అనాథ శరణాలయం లోనయినా అప్పగించేసి ఉండును" అన్నాడు.

"ఎంత పని జరిగింది" అన్నాను నేను. నా గీతేగాక, నాకు సన్నిహితులు, హితులు, బంధు వులు, స్నేహితులు—వాళ్ళందరి గీతలు కూడా ఇలా విషాదాంతం అవ్వాల్సిందేనా? ఏమిటీ శాపం!

మళ్ళీ శేషగిరి ప్రారంభించాడు.

"నేను ఇన్నొక వరం కోరుకుందామని వచ్చాను" అన్నాడు.

"ఏమిటది" అన్నాను.

"నాకు జీవితాన్ని పరిహసించి ఎదురు నిల బడే శక్తి లేదు నేను పిరికివాణ్ణి. ఒకవేళ జరగ కూడనిది ఏదైనా జరిగితే పాపకి తండ్రివి నువ్వే— నా పాపను పెంచి పెద్ద చేస్తానని మాటిస్తావా?" అన్నాడు. అతని కంఠం రుద్ధమయ్యింది. నేను లేచి అతని భుజంమీద చేయివేసి, "ఛీ ఏమిట్రా అది? గోరంతలు కొండంతలుగా ఊహించుకుని అలా ఆడదానిలా ఏడుస్తా వేమిటి? ఛీ ధైర్యంగా ఉండాలి. నన్ను చూడు, ఈ విశాల ప్రపంచంలో ఏకాకిని. అయినా రాయిలా తిరుగుతున్నాను. నన్ను చూసి ధైర్యం తెచ్చుకో" అన్నాను శేషగిరి తల అడ్డంగా ఊపి, "అది సరి ముందు నే నడిగిన దానికి సమాధానం చెప్పు నువ్వు పెంచలేకపోతే అనాథ శరణాలయంలో చేర్చు అంతేకాదు. నేను అది, పాపకి తలి దండ్రులమైనట్టు తెలియకూడదు. పాప జీవితం మా మలినాలు తగులకుండా ఉండాలి.

# సాఫల్యం

దాన్ని నీ కప్పగిస్తాను ఈ బాధ్యత నువ్వు తీసుకో గలవా" అన్నాడు నా రెండు చేతుల్లో తన ముఖం దాచుకుంటూ.

"అలాగే పాపని పెంచి పెద్దచేస్తాను సరేనా" అన్నాను.

శేషగిరి కన్నీటిని తుడుచుకుని, "నా కా ధైర్యం ఉంది రాజా! నువ్వు దేముడివి అందుకే ఈ వరా నికి ఇక్కడ కొచ్చాను ఇక నేను వెళ్తాను పాప అక్కడ వక్కర్తే ఉంది" అన్నాడు.

"పోనీ రాత్రి ఉండిపోకూడదా" అంటే విన లేదు.

"రాజా! నేను చెప్పినది మర్చిపోకు నా ఆశ లన్ని నీమీదే పెట్టుకున్నాను" అంటూ వెళ్ళి పోయాడు.

ఆ రాత్రి మళ్ళీ నాకు కాళరాత్రయ్యింది

భగవంతుడు మనుష్యుల జీవితాలతో ఎందు కిలా ఆడుకుంటాడు? ఇదంతా పూర్వ జన్మ పాప మేనా? పూర్మ జన్మలో చేసిన పాపం అనే వంకన ఎంత శిక్షయినా విధించడానికి భగవంతునికి హక్కు ఎవరిచ్చారు?

భగవంతుడు నియంతా?

ఈ నియంతృత్వానికి హద్దుల్లేవా?

వాడెవడో రాజు చదరంగంలో మనుష్యు లను, ఏనుగులను, గుర్రాలనుపెట్టి ఆడేవాడట అవతల అవి చావవలసివస్తే నా బంటు చచ్చాడు నా ఏనుగు చచ్చింది అని వాటిని చంపేసేవాడుట దేముడు కూడా అలా ఆడితే ఎలా? ఎన్ని ప్రాణాలు మల మల మాడిపోతున్నాయి? ఎందరు చావలేక బ్రతుకుతున్నారు?

ఇదంతా దేవుడికి ఎవరు నచ్చచెప్తారు!

చెప్తే వింటాడా? అసలు చెప్పేదెవరు?

ఈరకం మాటలు దైవ దూషణవల్ల ప్రయో జనం ఉండదని తెలుసు. అయినా ఆవేశంతో ఏవేవో ఊహాగానాలుచేస్తూ పడుకున్నాను తెల్లవారి ఎవరో తలుపు తట్టడంతో మెలకువ వచ్చింది. ఎదురుగా—తలుపు తీసేసరికి పోలీసులు నేను కొయ్యబారిపోయాను ఏదో హోటల్లో శేషగిరి ఉరి పోసుకుని చనిపోయినట్టు చెప్పారు వాళ్ళు. నా పేర ఒక ఉత్తరం రాశాడట. వాళ్లిచ్చిన ఉత్తరం జేబులో పెట్టుకుని, వాళ్ళ వెనుక పరి గెత్తాను శేషగిరి శరీరం చూసేసరికిన నాకు మైకం వచ్చినట్టయ్యింది అతని శరీరం చాలా భయంకరంగా తయారయ్యింది కళ్ళల్లోంచి నెత్తురు వచ్చింది నాలుక వికృతంగా బయటికి వచ్చింది. పోలీసు ఇన్స్పెక్టరు ఇచ్చిన ఉత్తరాన్ని చదువు కున్నాను పాప పెంపకం నాకు వప్పగించాడు. పాపపేర బ్యాంకులో ఐదు వేల రూపాయ లున్నట్టు రాశాడు తన ఆత్మహత్యకి తన అనారోగ్యమే కారణమని, ఎవరూ కారణం కాదనీ రాశాడు. కానీ నిజం నాకు, జయకు, అతనికి తెలుసు.

లోకాన్ని మంచిగా నమ్మింప చూశాడు శేషగిరి.

ఆనాడే ఆ ఉత్తరం తీసుకుని తిన్నగా తిరుచునా పల్లి వెళ్ళాను జయ నన్నుచూసి కంట తడి పెట్టుకుంది. "వారు ఆత్మహత్యకి పాల్పడతా రనుకోలేదు. నిత్యం గృహ కల్లోలాలతో కాపరం చెయ్యడంకన్నా విడిపోవడమే మేలని అలా చేశాను. ఇలా జరుగుతుందని అనుకోలేదు ఆయన దేవుడి లాంటివారు. భగవంతుణ్ణయితే పూజ చేస్తాం. కానీ కేవలం భర్త అనేవాడు పూజ చేయించుకో డానికి కాదుకదా! సుఖం, అనురాగం, ఆప్యాయత ఇవన్నీ ఒక స్త్రీ భర్త దగ్గరనుంచి కోరుకుం టుంది అదీగాక, తన ఆశయాలు, కోరికలు నెర వేరాలనుకుంటుంది అవన్నీ తీర్చని భర్త కేవలం పూజా విగ్రహమయితే—ఆ స్త్రీ నిగ్రహించు కోడం కష్టం పంజరంలో బంధించినకొద్దీ చిలక్క పారిపోవాలనే కోర్కె ఎక్కువవుతుందంటారు నే నాయన్ని భర్తగా చూడాలని ఆశించాను. ఆయన దేముడిలా ప్రవర్తించేవారు అందుకు ఇలా జరి గింది కానీ ఇలా జరుగుతుందనుకోలేదు" అంది.

జయ చెప్పినదాంట్లో నిజం లేకపోలేదు.


ఆ తరువాత పాప విషయం వచ్చింది.

"వారి కోర్కె ప్రకారమే పాపను మీరు తీసు కోండి పాప నాలాంటి పాపి దగ్గరుంటే నా మాలి న్యాలు దానికి వస్తాయి నా కంఠంలో ప్రాణం పోయేలోగా ఆ సర్వేశ్వరుడి దయ కలిగితే పాపని చూచి మరీ ప్రాణాలు వదుల్తాను" అంది, పాపను కడసారిగా ముద్దు పెట్టుకుని, హృదయానికి హత్తుకుంటూ. నా కళ్ళు చమర్చాయి.

నేను తీసుకుంటున్న బాధ్యత చాలా పెద్దది.

జయ పాపను చేతిలోపెట్టి, ముఖానికి పైట చెంగు వేసుకుని, వెక్కి వెక్కి ఏడ్చింది పాప నా మెడ చుట్టూ ఒక చెయ్యివేసి రెండో చేత్తో నా కాలరు పట్టుకుంది. జయను వోదార్చి ఆరోజే మళ్ళీ ఊరు చేరాను

శేషగిరిలా నేను ఆత్మహత్య చేసుకోకుండా ఉండాలనే భగవంతుడు నాకు ఈ పాపను కావలా పెట్టాడు. పాపను నా చేతులమీదుగా పెంచాలి. గుణవంతురాలిగా చెయ్యాలి పాపకు తల్లినీ, తండ్రినీ నేనే అవ్వాలి. ఆమెకు తన తలిదండ్రుల విషాద



చరిత్ర తెలియనివ్వకూడదు అని నిశ్చయించు కున్నాను

గోడకి వేళ్ళాడుతున్న వెంకటరమణుని పటా నికి నమస్కరించి, "తండ్రీ! ఆవేశంలో నిన్ను దూషించి ఉండచ్చు అవన్నీ క్షమించు పాపని పెంచి పెద్దదాన్నిచేసే శక్తి, స్థైర్యం, నాలో కలుగజెయ్యి. వైవాహిక వాంఛ నాలో ప్రవేశించ నీయకు పాపని ఆరోగ్యవంతురాలిగా చెయ్యి తండ్రీ" అని ప్రార్థించాను

ఆనాడే పాపకి సుశీల అని పేరు పెట్టాను. సుశీల

పాప సుశీల కావాలని వాంఛించాను

"—బాబయ్యగారూ, ఏవిటి కలవరిస్తున్నారు" అంటూ సుశీల నన్ను కుదిపింది ఉలిక్కిపడ్డాను మగత వదిలింది, లేచి కూర్చుంటూ, "కలవ రించానా" అన్నాను

"అవును ఉన్నట్టుండి సుశీల అనరిచారు' అంది

"ఏదో నీమీద పీడకల వచ్చిందమ్మా" అన్నాను

"ఎప్పుడూ మీకు నన్ను గురించిన ఆలోచనే పీడ కలలు రాకేం చేస్తాయి" అంటూ వో గ్లాసుడు మంచి నీళ్ళు ఇచ్చి, "తాగి పడుకోండి" అంది మంచినీళ్ళు తాగి పక్కమీద వాలాను సుశీల నా కాళ్ళ దగ్గర కూర్చుని, "అమ్మ గుర్తుకు వచ్చిం దేమో అనుకున్నాను" అంది

"అవునమ్మా" అన్నాను.

"పడుకోండి" అంది సుశీల

కళ్ళు మూసుకున్నాను సుశీల నా పక్కమీద చాలాసేపు కూర్చుని, నేను నిద్ర పోయానని తల్చుకుని వెళ్ళి పడుకుంది నేను శారీరికంగా పడుకున్నా, విశ్రాంతి తీసుకున్నా, మానసికంగా విశ్రాంతి తీసుకోడమనేది జరగని పని

"—ఎన్ని కష్టాలోపడి సుశీలని పెంచాను సుశీలని నా కప్పగించాక నేను మధుర వదిలేసి, విశాఖపట్నాం వెళ్ళిపోయాను విశాఖపట్టణంలో అవధానులుగారు నన్నుచూసి పరమానందపడ్డారు "నా కూతురు సుశీల" అని చెప్పాను అంత అబద్ధం నా జీవితంలో ఎప్పుడూ చెప్పలేదనుకుంటాను అవధాన్లుగారు నమ్మినట్టు కనబడలేదు ఆ రాత్రి అడిగారు నేను నాకు తెలియకుండా నేమెత్తపడ్డాను సుశీల కథంతా ఆయనతో టూకీగా చెప్పి "సుశీ లకి తల్లీ, తండ్రి అంతా నేనే" అన్నాను.

ఆయన కన్నీరు పెట్టుకున్నాడు

"నువ్వు నిజంగా చాలా గొప్పవాడివి నీ జీవితం ధన్యమయింది ఇలాటి పని సాహసించి ఎవరూ చెయ్యలేరు" అన్నారు నేను ఆనందంతో ఉప్పొంగి పోయాను ఆ తరువాత ఆయన, నేను, సుశీల మా వూరు వెళ్ళాము నాన్నగారితో నా గొప్ప గుణాలన్నీ అవధాన్లుగారు చెప్పారు నాన్నగారు చాలా చెప్పాక నాతో మాట్లాడడానికి అంగీకరించారు

"జీవితాలు భగవన్నిర్ణయాలు నీ జీవితం ఇలాటి మలుపు తిరగాలని సృష్టికర్త నిర్ణయం అయితే ఎవరేం చేస్తారు? పోనీలే—నీకూ ఒక బాధ్యత అప్పగించాడు ఉద్యోగం వద్దు ఏమీ వద్దు ఇక్కడే ఉండు" అన్నారు.

"ఈ రహస్యం ఎవరికీ తెలియకూడదు. సుశీల నా కూతురుగానే పెరగాలి" అన్నాను నేను నాన్న గారు కన్నీరు తడుచుకుని "అలాగే" అన్నారు

నా భార్య చనిపోయినట్టు మా వూరంతా సానుభూతి చూపించారు కొంతమంది మళ్ళీ పెళ్ళి చేసుకోమని సలహా చెప్పి చూశారు

అక్కడ ఒక సంవత్సరం గడిపాను నాన్నగారి అనారోగ్యం వయస్సుని ఆధారంగా తీసుకుని విజృం భించింది జబ్బుతో తీసుకుని రెండు నెలలు తిరగక ముందే చనిపోయారు

ఈసారి నేను ఏకాకిని కాను

నన్ను 'నాన్నా' అని పిలిచే సుశీల ఉంది నాన్న గారు పోతూ తన ఆస్తి అంతా సుశీల పేరపెట్టారు. సుశీల తండ్రిగా నేను ఆ ఆస్తిని అనుభవించలా చేశారు

నాన్నగారు పోయాక, ఇక ఆ వూళ్ళో ఉండ బుద్ధి కాలేదు రమ ఎలా ఉందో! ఎక్కడ ఉందో!! ఒక్కసారి బొంబాయి వెళ్ళి వెతికితేనో అనిపిం చింది బొంబాయి వెళ్ళి గాలించాను బొంబాయి లోనే ఒక ఉద్యోగం సంపాదించాను ఒక సంవ త్సరంపాటు అక్కడ ఉన్నాను నా కంటికి రమ గాని, జాఫర్‌గానీ కనబడలేదు మరో సంవత్సరం ఉండేసరికి బొంబాయి జీవితంమీద ఆశక్తి చచ్చింది హైదరాబాద్ వెళ్ళాను మామయ్య నన్ను చూసి చాలా ఆనందించాడు 'రమ ఉనికి తెలిసిందా' అని అడిగాను

"దాని వూసెత్తక" అన్నాడు తను

నా భార్య చనిపోయిందని అత్తయ్యా మామయ్య చాలా విచారించారు "ఇంత చిన్నపిల్లని ఎలా పెంచుతావయ్యానువ్వు మళ్ళీ పెళ్ళి చేసుకోరాదూ" అన్నారు

"చిన్నపిల్లల్నే గదా మనం పెంచేది పెద్ద వాళ్ళను పెంచేదేముంది" అన్నాను "అవును" అన్నాడు మామయ్య

వాళ్ళింట్లో నాలుగు రోజులుండి హైదరా బాదు వదలి విశాఖపట్టణం చేరాను అక్కడ మలో ఉద్యోగంలో చేరాను ఇక ఉద్యోగం మానకూడ దని నిర్ణయించుకున్నాను జీవితం కాస్త కుదట పడింది అనుకోబోయేసరికి అవధానులుగారు హఠా త్తుగా చనిపోయారు

ఆరుబైట మంచంమీద పడుకుని, దీపాలవేళ ప్రాణం వదిలేశారు నాకున్న ఆ ఒక్క అండా కూడా పోయింది ఇక నా జీవితంలో సంతృప్తి అనేది రాదా అని ఏడ్చాను సుశీల ఆ భయంకర వాతావరణానికి భయపడిపోయింది

నా రహస్యం ఎలాగో బయట పడింది ఆయన రెండు నెలలు తిరక్కముందే సుశీల నా కూతురు కాదని ఇరుగు పొరుగులు అనేవరకు వచ్చింది. భయంతో నా శరీరం గజగజ లాడిపోయింది ముద్దు ముద్దుగా సుశీల మాట్లాడే రోజుల్లోనే అనుమానబీజాలు నాటారు "నాన్నా! నువ్వు మా నాన్నవి కాదుటగా" అంది సుశీల ఒకనాడు నా దగ్గ రకువచ్చి నా శరీరం జీలార్చుకుపోయింది ఇక ఆ వూళ్ళోఉంటే చాలా ప్రమాదం అనిపించింది.

ఆరోజే ఎవరితో చెప్పకుండా ఉద్యోగానికి రాజీ నామా ఇచ్చి మద్రాసు చేరాను సుశీల నాన్నా అని పిలుస్తుంటే ఏదో బాధగా ఉండేది సుశీ లకు అన్యాయం చేస్తున్నాననిపించేది నెమ్మదిగా "బాబాయ్" అని పిలవడం చెప్పాను మనని గురించిన విశేషాలు ఎవరికి తెలియకూడదనుకుంటే ఎవరితోనూ ఎక్కువగా మాట్లాడకు" అనేవారు నాన్నగారు ఆ పద్ధతి అవలంబించాను ఒక్క నెల్లాళ్ళు కష్టపడి ఒక కంపెనీలో ఉద్యోగం సంపా దించాను

జీవితంలో ఈసారి పూర్తిగా స్థిరపడినట్టే అనుకున్నాను ఒక అరవ వంటమనిషిని పెట్టాను. సుశీలని కాన్వెంటులో చేర్చాను

నా జీవితం దశ తిరిగింది

ఉద్యోగంలో స్థిరపడడమే గాకుండా జీవితంలో కూడా స్థిరపడ్డాను అదిగాకుండా సంవత్సరం తిరిగేలోగా ఉద్యోగంలో కొంత ప్రమోషనువచ్చింది


సుశీలకి ప్రయివేటు మేష్టర్నిపెట్టి సంస్కృతం నేర్పించడం ప్రారంభించాను.

ఆ తరువాత ఆలోచించుకోవలసిన, గుర్తు చుకోదగిన విశేషాలు నాజీవితంలో లేవు—ఇప్పుడు సుశీల పుస్తకంలో ప్రేమలేఖ చూసేసరికి పది హేనేళ్ళనుంచి స్థిమితంగాఉన్న మనస్సు కలత పడింది

మళ్ళా నాకు శని పట్టిందేమోననుకున్నాను

ఈ పదిహేనేళ్ళకూ మళ్ళీ ఈనాడు నా మనసు కలత బారింది జాఫర్ పేరు గుర్తుకు వచ్చింది పెళ్ళి బాజాలతో ఆరంభమయిన గతం—గతమంత చుట్టూ చుట్టేసి, భవిష్యత్తు దగ్గర ఆగింది.

(సశేషం




"ఏంటోయ్ గిరి ఏదో బెంగెట్టుకుని మరి పొట్టిగా తయారయ్యావూ...
"పొడుగు పెరగాలని బెంగ "

# సాఫల్యం — భూపతి



## పెద్దకథ: 4 వ భాగం

(గత సంచిక తరువాయి)

తెల్లవారింది సుశీల మా యజమాని కొడుకు పుట్టినరోజు పార్టీ సంగతి గుర్తుచేసి, "నా మహా బలిపురం ప్రోగ్రాం పోయింది" అంది.

సాయంత్రం ఇద్దరం వెళ్ళాము. ఆయన, ఆవిడ చాలా ఆప్యాయంగా పలకరించారు. నన్ను ఆయన తన చుట్టాలకు పరిచయం చేశారు సుశీల వచ్చేవరకు ఆవిడ వెనకాలే ఉంది. రాత్రి పదిన్నరకి ఇంటికి వచ్చాము "ఆవిడ చాలా మంచిదండి" అంది సుశీల. "అవునమ్మా" అన్నాను నేను.

*　　　*　　　*

సుశీలకి మంచి సంబంధంచూసి పెళ్లి చెయ్యాలి. వంట మనిషిని పిలిచి, "నేను మా వూరు వెళ్లాలి. అమ్మాయిని జాగ్రత్తగా చూసుకో" అన్నాను. "అలాగేబాబూ" అంది. సుశీల చిన్నతనంనుంచి వంటమనిషి పని చేస్తోంది. చాలా మంచి మనిషి, నమ్మకస్తురాలు కూడా. సుశీలతో కూడా నా ప్రయాణం సంగతి చెప్పి విశాఖపట్టణం వెళ్లాను సంబంధాలు చూడడంకోసం. నా విషయం తెలిసిన వాళ్లు తెలియని వాళ్ళకి చెప్పారు.

"వాళ్ళమ్మ లేచిపోయిందట! తండ్రి ఉరిపోసుకున్నాడట!! ఇతను బ్రహ్మచారిట!! ఆయన మేనమామ కూతురు సాయబుతో లేచిపోయిందట!!! అన్నమాటలు నా చెవికి సోకాయి. అనాడు పడ్డంత బాధ నేను ఎన్నడూ పడలేదు. వెధవలోకం. ఎందుకలా ఆరాలుతీసి మనిషిని హింసించందే వూర్కోదు? వీళ్ళకేం వస్తుంది?

సుశీలకు సంబంధాలు చూడడం నా చేతకాని పనేమో అనిపించింది. భయం వేసింది. ఆ విషయం ఆలోచించుకుంటూ బీచ్‌కి వెళ్ళి కూర్చున్నాను. ఆలోచిస్తే తేలే విషయం కాకపోవడంవల్ల తెగ లేదు. ఏడున్నరవరకు బీచ్‌లోనే ఉన్నాను. జనం పల్చబడ్డారు. మెల్లిగా లేచి, పడాక ప్రారంభించాను.

ఒకచోట ఒకావిడ కూర్చుని ఉంది. ఆవిడ చాలా సేపటినుంచి నాకేసి చూడడం చూశాను. ఆవిడ పక్కగా నడిచినపుడు ఆవిడ లేచి నిలబడి, "మీరు" అంది. వెంటనే నేనూ గుర్తు పట్టాను.

జయ!!

జయ నన్ను చూసి ఆశ్చర్యానందపడింది. "భగవంతుడు నాలో ఉన్నాడు పాప ఏది? కులాసాగ ఉందా! ఎలా ఉంది? ఏం చేస్తోంది" అంటూ వెయ్యి ప్రశ్నలు వేసింది. అన్నిటికి సమాధానం చెప్పాను తన కథ చెప్పింది.

"అయిపోయిందండి ఇక చివరిదశ ఆయన నన్ను వదిలేశారు. రెండేళ్ళయ్యింది. మళ్లీ నాక బిడ్డా పాపా లేరు ఈ రెండేళ్ళూ మీకోసం తిరగని వూరులేదు చచ్చిపోయేలోగా మిమ్మల్ని కలుసుకోవాలి పాపని చూడాలి అని నాలో ఆత్రం హెచ్చింది ఎప్పుడో మీరు విశాఖపట్టణం, అ ధాన్నిగారు అని ఏదో సందర్భంలో చెప్పారు. అ గుర్తుంచుకుని ఈవూరు వచ్చాను. వాళ్ళింటి గుర్తుల యూనివర్శిటీలో తెలుసుకుని ఇంటికి వెళ్ళాను వాళ్ళు సింహాచలం వెళ్ళారట. తెల్లారి వస్తారు చెప్పారు ఇంతలోకి మీరే కనుపించారు" అంది.

"అయితే సుశీలని తీసుకువెళ్ళిపోతావన్నమాట నువ్వు ఇంతకాలం దానికి తల్లిని, తండ్రిని కూడా నేనే అయ్యాను" అన్నాను జయ తల అడ్డంగా వూపి, "లేదు ఒక్కసారి చూస్తే చాలు. ఇక నాకు జీవితంలో ఏ ఆశాలేదు" అంది.

"మరొక విషయం— సుశీల నా కూతురుగానే చలామణీ అవుతోంది. నేనే దానికి తండ్రిని" అన్నాను నా కళ్ళవెంట నీరు తిరిగింది. అంతమాట స్వార్థమేమో అనిపించింది జయ బాధ పడుతుందను కున్నాను. కానీ "నేను తల్లినయినట్టు దానికి కలలో కూడా తెలియనివ్వను ఒక్కసారి దానిని చూస్తే ఇక నేనీ తనువు చాలించవచ్చు" అంది కన్నీరు తుడుచుకుంటూ.

"ఛీ. అలాంటి మాటలనకు నువ్వు కూడా మాతోనే ఉండవచ్చు. నీకు ఏ అడ్డూలేదు" అన్నాను.

ఆ మర్నాడు ఇద్దరం మద్రాసు చేరాము.

జయని సుశీలకు పరిచయంచేస్తూ, "మన చుట్టాలు వీళ్ళు" అని చెప్పాను. నా మనస్సు అంతకుమించి చెప్పనివ్వలేదు జయ సుశీలని గమ్మున కౌగలించుకుంది సుశీల అనుకోని ఆ సంఘటనకు ఉక్కిరి బిక్కిరి అయిపోయింది

జయ ఇక్కడ ఉండడం మంచిదికాదని నా మనస్సు ఘోషించింది సుశీల నా కూతురు, ఇన్నాళ్ళు పెంచి, ఇవాళ పరాయివాడిగా అయిపో డానికి నా మనస్సు అంగీకరించలేదు.

అపూట వంట జయే చేసింది తనని తన అదుపులో పెట్టుకుంటూ "నన్ను పిన్ని అని పిలు వమ్మా పిన్నివరస నేను" అంది. సుశీల "అలాగే నండి" అంది. "అండి అనకూడదు" అంది జయ. సుశీలకు కావలసినవి, ఇష్టమైనవి అన్నీ వండింది.

"బాబయ్యగారూ! ఇన్నిరోజులకు మనం రుచైన వంట తింటున్నాం కదూ వంట మనిషి చేసినా కూడా ఎన్నడూ రుచిగాలేదు. అందుకనే ఆప్యాయత, అనురాగం ఉండాలంటారు" అంది సుశీల.

జయ కొంగుతో కన్నీరు వత్తుకుంది.

నాకు కంట నీరు తిరిగింది

ఆ మర్నాడు జయ తను వెళ్ళిపోతానని చెప్పింది.

"దానిచేత అమ్మా అని పిలిపించుకోవాలని నాకు కోర్కెఉంది. కానీ అది తీరదు నాకా అదృష్టం వద్దు నాలాటిది దానికి తల్లి అని లోకానికి తెలియ

ాడదు. దానికి కూడా తెలియకూడదు తెలిసినా
మిస్తుందనే నమ్మకం నాకు లేదు

కడుపులో దేవినట్టయ్యింది. ఏ పాపం చేశానో
టా ఫలితం అనుభవించాను ఇపుడు తల్లీ కూతుళ్ళ
ధ్య నిలబడితే— మళ్లీ యీ పాపానికి శిక్ష ఎంతో
నిపించింది. శరీరం జలదరించింది.

కానీ, జయ జీవితకథ సుశీలతో చెబితే సుశీల
న్నిస్తుందా ! అలాటి వ్యక్తిని తల్లిగా అంగీక
ంచుతుందా ? అంగీకరించకపోడమే గాకుండా
ను తన తండ్రిని కాదని తెలియడంవల్ల నామీద
ాడా మనస్సు విరిగి, తన జీవితాన్ని తలుచుకుని,
అఘాయిత్యానికో పాల్పడితే !!

నా శరీరం గగుర్పొడిచింది.

వీల్లేదు. సుశీలకు ఎలాటి హాని జరగడానికి
ల్లేదు. జయ విషయం సుశీలకి తెలియనివ్వ
ాడదని కఠినంగా నిర్ణయించుకున్నాను జయతో
ర్పించాను జయ కన్నీరు తుడుచుకుని నిట్టూర్చి,
'అవును. చేసిన పాపఫలం అనుభవించక తప్పదు.
ను తిరునల్వేలి వెళ్తాను వచ్చేటప్పుడు మళ్లీ
క్కసారి చూస్తాను పాపని అంతే ఆ తరువాత
ళ్లీ దానికి కనుపించను. ఆ ఒక్క వరం యివ్వండి''
ంది.

నా మనస్సు ఆమె మాటలతో నగిలిపోయింది

''జయా ! నువ్వు పరిస్థితుల్ని అర్థంచేసుకో.
స్పైన నీ యిష్టం.'' అన్నాను. అప్పాటే జయ
ళ్ళిపోయింది. ఏమిటో— సమస్య తీరేసరికి మరొక
మస్య తయారవుతోంది నా జీవితమే యింతేమో
నుకు.

*        *        *

ఆ మర్నాడు ఆఫీసుకు వెళ్ళగానే నాకోసం
వరో కుర్రాడు వచ్చాడని ప్యూను చెప్పాడు.
ాఫర్ అయిఉంటా డనుకుని ''రమ్మను'' అన్నాను
తను వచ్చాడు వస్తూనే నమస్కారం అంటూ
ెండు చేతులా కలిపాడు జాఫర్ కాదు.

''కూర్చోండి'' అన్నాను

అతను కాస్త మొహమాటపడి కూర్చున్నాడు.

ఓ క్షణం ఆగి ప్రారంభించి తను వచ్చినపని
మామూలే !! బీకామ్ చదివాడట ఉద్యోగం కావా
టు. తండ్రి చనిపోయాడని,తన తల్లి కష్టపడి
దివించిందని, ఇక తల్లిని కష్టపెట్టడం భావ్యం

# సాఫల్యం

కాదని ఉద్యోగం చేయాలని ప్రయత్నిస్తే ఎక్కడా
దొరకలేదని—కన్నీటితో చెప్పాడు.

ఇలాంటి గాథలు వినడం అలవాటే !! నిజం
చెప్తారో, లేక ఉద్యోగంకోసం చెప్తారో తెలియదు.
అతనికేసి తేరిపార చూశాను. మనిషి దబ్బపండు
రంగులో చక్కగా ఉన్నాడు. మిలమిలా మెరిసే
కళ్లతో అమాయకంగా ఉన్నాడు.

''అప్లికేషను యివ్వండి. ప్రయత్నిస్తాను''
అన్నాను.

''తీసుకువచ్చానండి'' అంటూ చేతులో పెట్టాడు.
ఆ రకంగా ప్రయత్నించేవాళ్లందరూ అప్లికేషను,
సిఫారసు కాగితాలు కూడా పట్టుకుని తిరుగు
తారు అదే వాళ్ల రివాజు.

''శలవు తీసుకుంటాను'' అంటూ లేచి నిల
బడ్డాడు. 'మంచిది' అనడంతోనే వెళ్లిపోయాడు.
నేను టేబులుమీదున్న అతని అప్లికేషన్ చూస్తూ
కూర్చున్నాను

ఇంతలో ఫోను మోగింది

సినిమాకి స్నేహితురాళ్లతో వెళ్తున్నానని
రాత్రికి ఆలస్యంగా వస్తానని, వెళ్లమంటారా
సినిమాకి ?'' అని సుశీల గొంతును ఫోను నా చెవిలో
వేసింది.

''వెళ్లమ్మా ! జాగ్రత్తసుమా'' అన్నాను.

ఫోను క్లిక్‌మంది పెట్టేశాను. సుశీలని ఎంత
శాసించాలనుకున్నా అది నావల్లకాదు ఆ గొంతు
వినడంతోనే నాలో కోపం చప్పున చల్లారి
పోతుంది

ఏమిటో మనిషికి ఒక్కొక్క బలహీనత !!

నాకు సుశీలపై కోప్పడ్డం అంటే చేతగానిపని

నా బలహీనత అది


ఏం చేస్తాం ??

నవ్వుకున్నాను— నా అసమర్థతకేమో !

*        *        *

సాయంత్రం ఇంటికివెళ్లి స్నానంచేసి, ఆరు
బయట కుర్చీ వేసుకుని కూర్చున్నాను. మళ్లీ
శరీరం విశ్రమించడంవల్ల బుర్రలో ఆలోచనలు
విజృంభించాయి

మళ్లీ జయ వస్తుంది. తనని అమ్మా అని




సుశీల పిలవాలని, ఆ పిలుపు వినాలని జయకి
కోర్కె ఉంది. అది తప్పుకాదు ఏనాటికయినా
వాళ్లిద్దర్నీ కలిపితేనే నా శ్రమకి ఫలితం ఉంటుం
దేమో ననిపించింది

కానీ సుశీల నన్ను పరాయివాణ్ణిగా చూస్తే
భరించగలనా !

లేను.

సుశీలకి తల్లిని, తండ్రిని నేనే!

కుర్చీలోంచి లేచాను. లేచి ఏం చేయాలో తోచక
కూర్చున్నాను. వంటమనిషి వంటచేసి వెళ్లి
పోయింది.

పాపం వంటావిడ పద్దెనిమిదేళ్లనుంచి పని
చేస్తోంది ఇంట్లో ఒక వ్యక్తిగా అయ్యింది.

నా జీవితంలో—రంగంలోకి జొరబడి ఏ తేడా
లేక, అలా నిలిచిపోయింది ఒక్క వంటావిడనేమో
అనిపించింది. అవును. వంటావిడ తప్ప నాకు
తెలిసిన ఎవ్వరూ అంత స్థిరంగా లేరు

గడియారం ఎనిమిది కొట్టింది. కొంచెం కునుకు
పట్టినట్టయ్యింది. లేచి, అటూ యిటూ తిరిగాను.

సుశీలకి వివాహం చెయ్యాలనే సమస్య ఒకటి
ఉండనే ఉంది. సంబంధాలు ఎలా చూడాలో నాకు
తెలియదు. నాకు సహాయం చేసేవారెవరూ లేరు.
నా అన్నవాళ్లు లేని నాకు సహాయం చేసే దెవరు ?

పోనీ సుశీల ప్రేమించి నతన్నే పెళ్లి చేసేస్తే!!

''వీల్లేదు'' అంది నా మనస్సు.

వీల్లేదు అనుకున్నాను, ప్రేమ మంచిదికాదన్న
నిర్ణయంతో.

నాకు కొన్ని ఆలోచనలు వస్తే తెగవు. 'ఆలో
చించినకొద్దీ అసలు తేలదు అలాటప్పుడు ఆలోచన
మానెయ్యడమే మంచిది' అని ఆలోచించి తేల్చు
కునేసరికి తొమ్మిది దాటింది

రేడియో పెట్టాను దడదడ ఎవరో బాకీ
తీరుస్తున్నట్టు ఇంగ్లీషులో ఏదో చెప్పేస్తున్నారు.
వార్తలయ్యుంటాయి నాకు వాటితో పనిలేదు.
రేడియో ఆపేశాను చొక్కా తొడుక్కుని ఇంటికి
తాళం వేశాను. కాస్సేపు గుమ్మందగ్గర నిలబడి,
రోడ్డు చివరికి వెళ్లి, సోడా ఒక టీ తాగి, అక్కడ
నిలబడ్డాను నా పక్కనుంచి టాక్సీ ఒకటి వెళ్లి
కొంచెం దూరంలో ఆగింది నాకోసం ఎవరైనా
వస్తున్నారేమో, నన్ను చూసి ఆగి ఉంటారని అటు
చూశాను టాక్సీలోంచి సుశీల దిగింది. ఆమె
వెనుక ఒక యువకుడు దిగాడు.

నా శరీరం కోపంతో వణికింది. ప్రయత్నం
మీద నిగ్రహించుకుని, అలాగే నిలబడ్డాను. అతను
సుశీలతో ఏదో మాట్లాడుతూ, తరువాత టాక్సీలో
ఎక్కి వెళ్లిపోయాడు. నేను సుశీల వెనక ఇంటికి
బయల్దేరాను. నన్ను చూసి సుశీల ''ఎక్కడికి
వెళ్లారు బాబయ్యగారూ'' అంది.

''అలా సోడా తాగడానికి వెళ్లానమ్మా'' అన్నాను.

''ఎటు వెళ్లారు'' అంది.

''అదే యిటు రోడ్డు చివరకు'' అన్నాను.
సుశీల గతుక్కుమంది. భోజనందగ్గర కూడా నాతో
తలెత్తి మాట్లాడలేకపోయింది. సినిమా ఎలా
ఉంది అని అడిగితే పొడిగా చెప్పింది. ఇదివరలా
కథంతా చెప్పలేకపోయింది. భోజనం అయ్యాక
పక్కమీద చేరి కళ్ళు మూసుకుని నిద్ర కుపక్ర
మించింది.

ఇన్నాళ్లూ కష్టపడి పెంచాను. పెద్ద చేశాను.
ఇప్పుడు పెళ్లిచేసి, నా బాధ్యత తీర్చుకుందామను

కునేలోగానే యీ అవాంతరం వచ్చిపడింది. నా బాధ్యత సరిగా నెరవేర్చకపోతే— నా ఆశయమే దెబ్బతింటుంది.

సైగా జయ వచ్చింది ఏదైనా తేడా వస్తే వాకూతుర్ని యింత చక్కగా పెంచారన్నమాట అన్నా అనవచ్చు పరాయి బాధ్యతలు తీసుకున్నాక, సరిగా నెరవేరిస్తే సరేసరి, లేకపోతే నిందపడి తీరాలి నేను సుశీలని ఎంత ప్రేమానురాగాలతో పెంచినా, నిజం బయటికి వస్తే సుశీల నా కూతురు కాదు నాకూ, సుశీలకూ ఆ అఘాతం ఎప్పుడూ ఉంది కనీసం దూరపు చుట్టాన్ని కూడా కాదు నేను

ఒక దాది నన్నమాట

నాలో పిచ్చి ఆవేశం పుట్టింది

మొక్కగా వంగనిది మానుగా విరగక, వంగుతుందా ఏమిటి అన్నారు ఆనాడు ప్రేమలేఖ చూసినప్పుడే అడగవలసింది నేను పనికిమాలినవాడిని అనుకున్నాను సుశీలని నిద్రలేపి, ఆ చెంపా, యీ చెంపా వాయించి "ఎవడు వాడు ? ఇంత సాహసం నీకెలా వచ్చింది ?" అని నిలదీసి అడగాలనిపించింది

కానీ, ప్రథమ కోపంలో విచక్షణ ఉండదన్నారు

నిగ్రహించుకుని, మరో పద్ధతి అవలంభించడం మంచిదని నిర్ణయించుకున్నాను. మంచంమీదనుండి లేచాను సుశీల కూడా నిద్రపోనట్టుంది. "మంచినీళ్ళు కావాలా" అంటూ లేచింది

"అవునమ్మా" అన్నాను సుశీల గొంతు వినడంతోనే చప్పున నా ఆవేశం, కోపం చల్లారిపోయింది

మంచినీళ్ళు తాగి నిద్ర కుపక్రమించాను.

*　　*　　*

ఆఫీసులో కూర్చున్నా నన్నమాటే గాని, నెత్తిమీద ప్యానులా బుర్ర కూడా తిరుగుతోంది జాఫర్ వచ్చాడు "విశాఖపట్నంలో ఉద్యోగం యిస్తే వెళతావా" అన్నాను.

"వెళ్తానండి" అన్నాడు

"అయితే రేపురా !" అన్నాను అతనికి విశాఖపట్టణం బ్రాంచిలో ఉద్యోగం యివ్వాలని నిర్ణయించుకున్నాను. కారణం అతని పేరేనేమో !

ఇక రెండో అప్లికెంటు

వెంకటరమణ !!

మా యిలవేల్పు. నా ఆరాధ్యదైవం.

మధ్యాహ్నానికి అతను వచ్చాడు. అతన్ని చూడ్డంతోనే నా కళ్ళు మెరిశాయి తర్వాత కోపంతో ఎర్రబడ్డాయి రాత్రి సుశీలతో టాక్సీ దిగింది వీడే !! గమ్మున ఎగిరి కాలరు పట్టుకుని, వీపుమీద చాకిరేవు పెట్టేద్దామనుకున్నాను

అతి కష్టంమీద నిగ్రహించుకున్నాను. నాలో తేడా చూసి, అతను భయపడిపోయాడు. "కూర్చోండి" అన్నాను. అతను కూర్చున్నాడు ఊపిరి బిగవట్టాడు

"ఇక్కడ ప్రయత్నిస్తే మీకు ఉద్యోగం దొరుకుతుందని ఎవరు చెప్పారు ?" అన్నాను. అతను గతుక్కుమన్నాడు

"ఏం ? మాట్లాడరేం" అన్నాను.

జీతం చెప్పి [illegible] నా [illegible]


అతను నీళ్ళు నమిలాడు. "సరే ! రేపు ఈపాటికి రండి" అన్నాను చిన్నగా నవ్వుతూ. నా ముఖంమీద నవ్వు చూసి, అతను కూడా నవ్వు ముఖం పెట్టి "శలవు తీసుకుంటాను" అంటూ శలవు తీసుకున్నాడు. నేను ముఖానికి [illegible] కున్నాను.

ఈ వెంకటరమణునికి సుశీలే చెప్పివుంటుందనిపించింది.

(సశేషం)


## నిరాశ చెందవద్దు

దాంపత్య జీవితంలోని బలహీనత గూర్చి మీరు చింతపడవద్దు



### జీవన స్పెషల్

రుచియైన ఆయుర్వేద టానిక్. ఉత్తమ గుణములు గలది. కోల్పోయిన శక్తిని చేకూర్చి మీ దాంపత్య జీవితాన్ని ఆనందమయం చేస్తుంది. స్త్రీలు ప్రసవానంతరం "జీవన స్పెషల్" సేవించిన, యౌవనులుగా నుందురు

ఎక్కువ ఫలితానికి·

పాలు వాడటం మంచిది – కావలసినంత దేహ వ్యాయామము చేయవలెను – గ్రుడ్లు వాడరాదు.

ముఖ్య గమనిక జీవన స్పెషల్ మీ దేహాన్ని తొందరగా పోషించు శక్తిగలదికాబట్టి మూడువారములు సేవించిన తర్వాతఒక వారం రోజులు మానివేయుట చాల అవసరం. లేనియెడల లావై పోదురు. లేక దాంపత్య వాంఛ అధికమగును ఆరోగ్యం, బలంచేకూరిన వెంటనే మానివేయవలెను. ఆరోగ్యవంతులు, పెళ్ళికానివారు "జీవన స్పెషల్" ఉపయోగించరాదు.

450 గ్రాముల ప్యాకింగ్‌లో లభించును. ధర రు 10/– ప్యాకింగ్ & పోస్టేజి అదనం సగం ధర ముందుగా పంపవలెను మిగత ధరకు వి.పి పి ద్వారా పంపబడును విదేశ మరియు మిలిటరీ ఆర్డర్లతో పాటు రు 13/– పంపవలెను. ఉత్తరములు ఇంగ్లీషులో వ్రాయవలెను

*Orders to :* **Jeevamritham Oushadha Sala,**
CALICUT - 1. (S India)
Chief Physician **Dr. K. N. RAMDASS** Phone 3607 & 2419

M&H M&H M&H M&H M&H M&H M&H

# TUSSANOL

## టస్సనాల్

బాధ, నొప్పి గలిగించు దగ్గునకు నిశ్చయంగా ఉపశమనము చేకూర్చు, దగ్గు నివారిణి. రక్తము ఒకేవోట, అధికముగా కూడుటను నివారించును

**M&H**

**MARTIN & HARRIS PRIVATE LTD.**
MERCANTILE BUILDING, LALLBAZAR
CALCUTTA-1

M&H M&H M&H M&H M&H M&H M&H

# సాఫల్యం

- శ్రీ భూపతి



పెద్దకథ :
చివరిభాగం

(గత సంచిక తరువాయి)

సాయంత్రం యింటికి వెళ్లేసరికి సుశీల కాఫీ చేసి సిద్ధంగా పెట్టింది. కాఫీ తాగాక "ఇవాళ ఉద్యోగం కావాలని ఒక వెంకటరమణుడు వచ్చాడమ్మా. బాగా అబద్ధాలు మాట్లాడాడు. నీకు నా దగ్గరకి వెళితే ఉద్యోగం దొరుకుతుందని ఎవరు చెప్పారు" అనడిగాను. భయపడిపోయాడు. అతనేదో చెప్పడానికి భయపడుతున్నా డనిపించింది" అన్నాను. సుశీల ముఖం నల్లబడింది.

"అతనికి ఉద్యోగం యివ్వదల్చుకోలేదమ్మా" అన్నాను, సుశీల ముఖంలో మార్పు గమనిస్తూ. సుశీల తల వంచుకుని, తన పాదాలు చూసుకుంటూ కూర్చుంది.

భోజనాల దగ్గర సుశీల మౌనంగానే ఉంది. తలెత్తి నా ముఖంకేసి కూడా చూడలేకపోతుంది. నాలో కొంత సంతృప్తి కలిగింది.

* * *

మర్నాడు ఆఫీసుకు వెళ్ళడంతోనే అతని అప్లికేషను తీసి, అడ్రసు రాసుకున్నాను. వాళ్ల యింటికి వెళ్లి, అతన్ని కొంచెం భయపెట్టి వాళ్లవాళ్లచేత కూడా నాలుగు చీవాట్లు వేయిస్తే, సుశీలని నేను చీవాట్లు వెయ్యవలసిన అవసరం ఉండదని తోచింది.

అదోరకం స్వార్థం.

అయినా బయల్దేరాను.

ఎక్కౌంటెంటుని పిలిచి, "ఒక గంటలో వస్తాను" అని చెప్పి, టాక్సీలో బయల్దేరి, ఆవీధి మొదట్లో టాక్సీ ఆపించి దిగాను. ఇంటినెంబరు దొరికింది. తలుపు ఓరవాకిలిగా తీసుంది. తలుపు దగ్గర నిలబడి, "ఏమండీ" అని పిల్చాను.

"ఎవరు ?" అందో ఆడకంఠం.

"వెంకట్రమణ లేడా" అన్నాను.

"బజారుకు వెళ్లాడు. వస్తాడు. కూర్చోండి" అంటూ అతని తల్లి బయటికి వచ్చింది.

నేను ఉలిక్కిపడ్డాను. ఆశ్చర్యంతో అలా ఉండిపోయాను.

రమ ! ! !

"బావా" అంది నన్ను వెంటనే గుర్తుపట్టి. "అలా నిలబడిపోయావేం ? రా ! కూర్చో" అంటూ కుర్చీ వాల్చింది. కూర్చున్నాను. నా మనస్సు ఆనందంతో ఉక్కిరిబిక్కిరయ్యింది. రమ కళ్లవెంట ఆనందభాష్పాలు రాలాయి. "బావా! నువ్వు దేముడివి. ఎప్పుడు తల్చుకుంటే అప్పుడు నీ దర్శనం అవుతుంది" అంది.

ఆనందంతో నానోట మాట రాలేదు.

"బావా ! భగవంతుడు ఉన్నాడనడానికి ఇంత కన్నా నిదర్శనం కావాలా ? అనాడు అన్నమాటలు గుర్తున్నాయా ? చచ్చిపోయేలోగా నీ దర్శనం చేసుకుంటానని అన్నాం—అయితే ఆయన లేరు. నేను మిగిలాను" అంది. రమ కళ్లవెంట నీళ్లు జలజల రాలాయి. తన చరిత్ర అంతా చెప్పింది.

"నాలుగేళ్ల క్రితం వారు పోయారు. అప్పటి నుంచి కష్టాలు ప్రారంభమయ్యాయి. వాడిని టీనేజి చదివించేసరికి నా ప్రాణం పోయినంత పనయ్యింది. అయితేనేం, వాడు ప్యాసయ్యాడు. కాని ఉద్యోగం—అది మాత్రం లేలికా ! ఏదో కంపెనీలో దరఖాస్తు పెట్టాడట. వస్తుందని గంటలు లెక్కపెడుతున్నాడు. అవును, అన్నట్టు వాడు నీ కెలా తెలుసు ?" అంది.

"వాడు నీ కొడుకని నాకు తెలియదు. కాని మా కంపెనీలోనే వాడు అప్లికేషను పెట్టాడు" అన్నాను.

"మా బావా ! అన్నీ ఎలా కలిసొచ్చాయో ! వాడి వల్లే మనం కలిశామన్నమాట. ఆ ! అన్నట్టు నా మతి మండా ! నీ సంగతి అడగలేదు. నీ కెంత మంది పిల్లలు ? ఏమిటి కథ" అంది.

"పెళ్లి చేసుకోలేదు రమా !" అన్నాను.

రమ నిట్టూర్చింది.

"బావా ! ఆ పాపం నేను కట్టుకున్నాను కదూ" అంది.

"పాపం కాదు. పుణ్యం రమ" అంటూ సుశీలని నేను పెంచడం, ఆ పరిస్థితులు, వివాహం కావడం అన్నీ చెప్పి "మా సుశీలని మీవాడు ప్రేమించాడు. అది ఏమిటో తెలుసుకుందామని, నాలుగు చీవాట్లు వేద్దామని వచ్చాను" అన్నాను.

రమ నవ్వింది.

"మా బావా ! నువ్వు డెలాగ వాడిని చీవాట్లు వేస్తావు ? ఎలా వేస్తావో చూస్తాను, వాడు వస్తాడుగా యిప్పుడే" అంది. "అది సరే ! వెంకటరమణ అని పేరు పెట్టావేం" అన్నాను.

రమ నిట్టూర్చింది.

"వారికి వెంకటరమణుడంటే ఎంతో భక్తి. రోజూ దండం పెట్టుకునేవారు. నన్ను రమ అన్నా రమణియా అని కూడా పిలిచేవారు. కొడుక్కి మాత్రం వెంకటరమణ అని పేరు పెట్టారు" అంది ఆమె కళ్ళు నీళ్ళతో మెరిశాయి.

ఇంతలో రమణ వచ్చాడు. వస్తూనే, నన్ను చూసి, కొయ్యబారిపోయాడు.

"అలా చూస్తావేరా ! ఎవరనుకుంటున్నావు ? మీ పెదనాన్నగారురా" అంది రమ. అతను మరింత హడలి పోయాడు.

"ఏరా అలా చూస్తావు" అన్నాను నేను.

అతను కొంత తమాయించుకున్నాడు.

"కూర్చో. నీ కోసమే వచ్చాను" అన్నాను.

రమ కూర్చున్నాడు.

మా కంపెనీలో దరఖాస్తు పెడితే ఉద్యోగం



కే. టి. కృష్ణమూర్తి ఆచ్చారిగారి
"మేల్ మాయిల్ మందు"
నల్లరంగు, ఎర్రరంగు పొడలు, దద్దులు, గజ్జి, మరియు చెడ్డనీరు వ్యాపించినందున ఏర్పడు వినుగు పుట్టించు రణములు మొదలగు
దీర్ఘకాల చర్మరోగములకు ఉత్తమ నివారిణి
— వివరములకు —
సిద్ధ డాక్టర్ కే. టి. కృష్ణమూర్తి ఆచ్చారి & సన్సు
5/22, మేల్‌మాయిల్, (P. O.) N. A. Dt.

కాశ్మీర్ బొకె టాల్కుతో
గంటల తరబడి పరిమళవంత
ముగాను తాజాగాను వుండండి





# సాఫల్యం

న్నుందని ఎవరు నీకు చెప్పింది ?" అన్నాను. అతను నీళ్లు నమిలాడు.

"ఇంకెవరు ? చెప్పరా భయమెందుకు ?" అంది రమ నవ్వుతూ. రమణ సిగ్గుపడ్డాడు. "వెధవా" అంది రమ.

నేను ఆనందంతో ఉక్కిరిబిక్కిరయ్యాను.

"రమా ! మళ్లా నిన్ను కలుసుకోగల ననుకో లేదు. అందులో మన బంధుత్వాలు యిలా కలుస్తాయనుకోలేదు. నిజంగా భగవంతుని లీల విచిత్రం సుమా ! ఆ రోజుల్లో మిమ్మల్ని చూడాలని బొంబాయి వచ్చి రెండు సంవత్సరాలు ఉన్నాను. నేనే చూడలేకపోయాను" అంటూ చెప్పాను

"పోనీలే, కావాల్సిన వేళకి కలుసుకున్నాం. సుశీల ఎలా ఉంటుంది ? దాన్ని కూడా తీసుకురాక పోయావా ?" అంది రమ. 'భలేదానివి. ఈ ప్రబుద్ధుడు నీ కొడుకని నాకు తెలుసా ఏమిటి ? సరేలే ! రేపు మీ రిద్దరూ మా యింటికి రండి. ఈలోగా సుశీలని కాస్సేపు ఏడిపించి, నిజం చెప్తాను. కాఫీలవేళకి వచ్చేయండి" అన్నాను. రమ ఒప్పింది.

కాఫీ, టిఫిన్లయ్యాక, ఇంటికి చేరాను. ఇంటికి వెళ్లేసరికి సుశీల నిద్రపోతోంది. నా రాకకి లేచింది. "ఏమమ్మా, పడుకున్నావేమిటి ? కాలేజీకి వెళ్ల లేదూ ! వంట్లో బాగుండలేదా" అన్నాను.

"కొంచెం తలనొప్పిగా ఉందండి" అంది.

నుదురుమీద చేయివేసి చూశాను. జ్వరంలేదు. వంటావిడని కాఫీ పెట్టమని చెప్పి, ఆఫీసుకు ఫోను చేసి, "యీవాళ్టికి రాను. అర్జంటు కాగితాలుంటే పంపండి" అని ఎకౌంటెంటుకు చెప్పాను.

సుశీల కుర్చీలో కూర్చుంటూ, "బాబయ్య గారూ! మీరు వచ్చేశారేం" అంది.

"నీతో ఒక ముఖ్యమయిన విషయం చెప్పాల నమ్మా" అన్నాను. సుశీల నాకేసి భయపడుతూ చూసింది.

"ఆ రమణ అనే అతని యింటికి వెళ్లాను తల వాచేటట్టు నాలుగు చివాట్లు పెట్టాలని" అన్నాను.

సుశీల తల దించేసుకుంది.

"నీ కతను ఎలా తెలుసు ?" అన్నాను.

సుశీల మాట్లాడలేదు.

"సుశీలా ! యిలాటి పనులు చెయ్యొచ్చా. ఇలాటి పని చేసేకన్నా నన్ను కత్తితో పొడిచి చంపినా ఆనందించేవాడిని కదా" అన్నాను సుశీల వెక్కి వెక్కి ఏడవడం ప్రారంభించింది. నాతో పట్టు నన్నగిల్లింది

"ఇంకెప్పుడూ యిలాటి పనులు చెయ్యను. ఈ తప్పు క్షమించండి జీవితంలో మళ్లీ యిలాటి పొరబాటు చెయ్యను" అంది వెక్కివెక్కి ఏడుస్తూ. నా కళ్లల్లో నీళ్లు తిరిగాయి. మంచంమీంచి లేచి, సుశీల దగ్గరకు వెళ్లి తల నిమురుతూ, "పిచ్చి తల్లీ, ఏమన్నానని ? అతను కూడా మనకి కావల్సినవాడే ! వాళ్లింటికి వెళ్లాక తెలిసింది. మీకు సమ్మతమైతే నా కభ్యంతరం లేదమ్మా" అన్నాను.

సుశీల ఆశ్చర్యంగా నాకేసి చూసింది.

"అవునమ్మా ! మనకి చాలా దగ్గర బంధువులు వాళ్లు" అన్నాను. సుశీల ఆనందానికి అవధులులేవు.

* * *

భోజనాలుచేసి, ఆరుబైట కూర్చునేసరికి జయ వచ్చింది. తిరునల్వేలి వెళతానన్న మనిషి యింత త్వరగా ఎలా వచ్చేసిందా అని ఆశ్చర పోయాను.

"రండి పిన్నీ" అంటూ సుశీల ఎదురువెళ్లి జయ చేతిలో పెట్టె అందుకుంది.

నేను విస్తుపోయాను. నాతో మార్పు జయ గమనించి, మౌనంగా లోపలకు వెళ్లిపోయింది. నేను ఆలోచనలో పడ్డాను. జయ ఎలాగయినా తనను సుశీల అమ్మా అని పిలిస్తేగాని వదలదు అంటే సుశీలకి విషయమంతా చెప్పాలి.

నా హృదయం పగిలిపోయినట్టయింది.

ఇన్నాళ్లూ పెంచి, యీనాడు సుశీల నా కూతురు కాదని చెప్పాలా ! నన్ను పరాయివాడిగా చూసి, "నన్ను పెంచి, పెద్దచేసి, మా అమ్మ కప్పగించి నందుకు కృతజ్ఞురాలిని" అని సుశీల అంటే నేను బ్రతకగలనా?

సుశీలకి తండ్రిని నేనే అయి పెంచాను. తల్లిని నేనే అయి పెంచాను. కాళ్లమీద పడుకోబెట్టుకుని పాలు పట్టాను. భుజంమీద పడుకోబెట్టుకుని జోల పాటలు పాడాను. అలాటి సుశీలను యీనాడు నేను వదులుకోగలనా .... లేను .... లేనా ..... ఆ ప్రశ్నకి సమాధానం రాలేదు.

ఏది ఏమైనా, నా స్వార్థం కోసం జయను అణ కడం పిశాచి లక్షణం అనిపించింది. ఎలాగూ ఇంత వరకు వచ్చింది. ఇక జయ తన తల్లి అని సుశీ లతో చెప్పితీరాలి. అని నిశ్చయించుకున్నాను.

"బాబాయిగారూ ! ఏమిటలా కూర్చున్నారు" అంది సుశీల. ఉలిక్కిపడ్డాను.

"ఏం లేదమ్మా !" అన్నాను.

ముగ్గురం కూర్చుని ఏవేవో లోకాభిరామా యణం కబుర్లు చెప్పుకున్నాము. జయకి మేడమీద నూగది పక్కగదిలో పక్కవేసింది.

నేను పడకకుర్చీలో కూర్చున్నాను. సుశీల ఏదో నవల చదువుకుంటోంది. నేను గొంతు సవరించు కుని, "తల్లీ ! నీకు ఒక గాథ చెప్తాను. ఇలారా" అన్నాను. సుశీల లేచివచ్చి, నా పక్కమీద కూర్చుంది.

జయకు కథ అంతా చెప్పి, "అవిడను తన కన్న కూతురు క్షమించలేదు. పరాయివాడితో లేచిపోయిన వ్యక్తి నా తల్లేమిటి పొమ్మంది. తల్లిని చూడడానికి, తన ముఖం తల్లికి చూపడానికి నిరాకరించింది."

నేను సంతృప్తిగా నిట్టూర్చాను.

"ఇది అలా జరిగిందమ్మా. ఆ సంఘటన గుర్తుకు వచ్చింది. అందుకని చెప్పాను" అన్నాను. సుశీల కన్నీరు తుడుచుకుంది. "పడుకోమ్మా ఇక !" అంటూ నేను లేచాను. సుశీల తన మంచంమీదికి వెళ్లింది. నేను నా మంచంమీద పడుకొని దుప్పటి ముసుగు పెట్టేశాను.

అరగంట గడచింది.

ముసుగుతీసి లేచాను. సుశీలకేసి చూశాను. మంచినిద్ర పోతున్నట్టుంది. చప్పుడు చెయ్యకుండా తలుపు తీసుకుని, బయటకు వచ్చాను. జయ గదిలో లైటు వేసిఉంది.

ఇక జయతో చెప్పి యీ విషయం సుశీలకి చెప్పవద్దని అని నిర్ణయించుకుని, తలుపు తోశాను. తీస్తున్న తలుపు తెరుచుకుంది.

జయ నన్నుచూసి, కన్నీరు గమ్మున తుడుచు కుంది. నేను కుర్చీలో కూర్చోడంతోనే "తిరున ల్వేలి వెళ్దామని బయల్దేరినదాన్ని—కాళ్లు ఆడ వెళ్లలేదు. కంచి వెళ్లి వచ్చేశాను. సుశీల ముఖం చూడాలనిపించింది. తెల్లవారుతూనే పోతాను. బ్రతికి ఉంటే మళ్లీ రావాలనిపిస్తుంది. చచ్చిపోతాను. దానికి శాశ్వతంగా దూరమయిపోతాను. నావల్ల దానికి కళంకం రానీను" అంది వెక్కివెక్కి ఏడుస్తూ.

"ఆవేశపడకు జయా ! సుశీలతో కొంతవరకు చెప్పాను. విందు మనస్సుతో నిన్ను 'అమ్మా' అని పిలిచేలా ఉంది. అసలు దాని వూహ ఎలా ఉంటుందో అని కథగా చెప్పాను" అంటూ చెప్పిన విషయం చెప్పాను.

"ఒద్దు ! దాని మనసులో గాయం చేయడం మనకి మంచిదికాదు. నా అపవిత్రత, కళంకం దానికి అంటగట్టను" అంది కన్నీళ్లు తుడుచుకుని, మళ్లీ కారుస్తూ.

"మన చేతుల్లో ఏమీలేదు. అంతా భగవంతుడి లీల. నిన్నిలా కలుసుకుంటానని అనుకున్నానా?" అంటూ రమ సంగతి, రమ కొడుకును సుశీల ప్రేమించిన సంగతి అన్నీ చెప్పి, "నా జీవితం వ్యర్థ మని ఆ రోజుల్లో నేను ఏడ్చే వాడిని. నువ్వుగనుక ఆనాడు సుశీలని నా చేతుల్లో పెట్టకపోతే నేను ఏ ఆత్మహత్యో చేసుకొనేవాడిని" అన్నాను.

ఆ తరువాత సుశీల గుణగణాలు కొన్నిపు చెప్పాను. "తెల్లవారితే అన్నీ సవ్యంగా జరుగుతాయి. కాస్త నిగ్రహం ఉంచుకో జయా !" అన్నాను. జయ, నెళ్తానిక. మళ్లీ సుశీల లేస్తే నాకోసం వెతుకు తుంది." అన్నాను.

"నేను తెల్లవారుతూనే వెళ్లిపోతాను. దాని ముఖం చూడడానికి నాకు ధైర్యం చాలదు. అది అమ్మా అని పిలిస్తే నా గుండె పగిలిపోతుంది తన తండ్రి ఆత్మహత్యకు కారణం అయిన తల్లిని ఏ కూతురు క్షమించదు. నువ్వనవసరమయిన ప్రయత్నాలూ చెయ్యక. నా జీవితం నేను నిర్ణ యించుకున్నాను అంది.

నేను బుర్ర గోక్కున్నాను.


"జయా ! జరిగేది జరగకమానదు. తెగించి యీ రాత్రి ఏ అఘాయిత్యం చెయ్యక. తెల్లవారనీ— అన్నీ శుభంగా జరుగుతా యనుకుందాం" అన్నాను.

జయ నిస్పృహగా నవ్వింది.

"ఆత్మహత్య చేసుకునేంత అదృష్టం నాలాటి పాపికి లేదు. మీరు అలాటి భయం పెట్టుకో కండి. పాపి చిరాయువు అన్న [illegible] పుట్టింది" అంది.

నేను తలుపు తీశాను.

ఉలిక్కిపడ్డాను.



## సాఫల్యం

ఎదురుగా సుశీల.

కన్నీటితో శోకమూర్తిలా నిలబడి ఉంది. జయ గమ్మున కన్నీరు తుడుచుకుని, మంచంనించి లేచింది. మళ్ళీ వెక్కివెక్కి ఏడుస్తూ "అమ్మా" అంటూ జయను కౌగిలించుకుంది.

నా శరీరం పులకరించింది.

"అమ్మా! ఇంతకాలం నాకు దూరమయి, ఇంకా దూరమవుదా మనుకున్నావా? తల్లిని తల్లి కాదనే అంత పాపినా నేను" అంది వెక్కివెక్కి ఏడుస్తూ.

నా కంటినుంచి నీరు రాలింది.

ఎదురుగా గోడమీద వెంకటరమణుని పటం— ఆనాటి పటమే !!

చేతులెత్తి నమస్కరించాను.

ఆరోజుల్లో నా జీవితం వ్యర్థమని, నిస్సారమని ఏడ్చాను. దైవనింద చేశాను.

కానీ, భగవంతుడు ఏ పనీ కారణంలేనిదే చేయడు. అది మానవులకు అర్థం గాకపోవచ్చు.

అవును. నా విషయంలో అదే నిజం అయ్యింది. నా జీవితం ధన్యమయింది.

నా కర్తవ్యాన్ని జయప్రదంగా నెరవేర్చాను. నేను ధన్యజీవిని.

అవును నేను ధన్యజీవిని. (అయిపోయింది) ★





రెక్సోనా మీ చర్మంలో నల్లాన మాడి దిన దినానికి శరీరసౌందర్యాన్ని హెచ్చించుతుంది. ఆశ్చర్యం కాదు. రెక్సోనాలో 'కేడిల్' వున్నది.. చర్మానికి సొగసుగలిగించే నూనెల మిశ్రమం, దానిలో ఎక్కువగా ఆనందకరమైన పరిమళం వున్నది—మీ శరీరాన్ని అతి సౌందర్యంగాను, తాజాగాను, సువాసనగాను వుంచుతుంది.

కేడిల్‌తో గూడిన రెక్సోనా మీ చర్మానికి గుణకారి

RX. 24-140 TL

హిందుస్థాన్ లీవర్ తయారీ